# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

శనివారం - 2 - ఆగస్టు - 2025 : పేజీలు 12


## బాబా శతజయంతి ఉత్సవాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఆహ్వానం



**పుట్టపర్తి ఆగస్టు 01మనంన్యూస్ :** భగవాన్‌సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా రావాలని సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఆహ్వానం పలికారు. శుక్రవారం ఢిల్లీలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే.రత్నాకర్ ట్రస్టు సభ్యులు జస్టిస్ వి.రామసుబ్రమణియన్, ర్యుకోహిరా,

మిగతా 2లో

## జిల్లా ఎస్పీ పి.జగదీష్ సంకల్పంతో 17 మందికి కానిస్టేబుల్ ఉద్యోగాలు



**అనంతపురం ఆగస్టు 01 మనంన్యూస్ ప్రతినిధి :** నిరుద్యోగ అభ్యర్థుల కోసం జిల్లా పోలీస్ శాఖ నిర్వహించిన కాంపిటేటివ్ ఎగ్జామ్స్ స్టడీ సెంటర్ అండ్ డిజిటల్ లైబ్రరీ లో ప్రిపేర్ అయిన వారిలో 17 మంది అభ్యర్థులకు శుక్రవారం వెలువడిన ఫలితాలలో కానిస్టేబుల్ ఉద్యోగాలు వచ్చాయి. ఇందులో 08 మందికి సివిల్, 09 మందికి

మిగతా 2లో

# పర్యావరణ పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం అవసరం

✦ గార్డెన్ ప్రారంభంతో హరిత విప్లవానికి శ్రీకారం చుట్టిన మంత్రి సత్య కుమార్ యాదవ్ ✦ నేటి మొక్క - రేపటి మెరుగైన జీవనం ✦ ధర్మవరం గార్డెన్ ప్రజలకు అంకితం

*ధర్మవరం పట్టణాన్ని పచ్చదనంతో నింపుతూ, ఆరోగ్య కరమైన వాతావరణాన్ని ప్రజలకు అందించాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ శుక్రవారం పట్టణంలోని గాంధీనగర్, కాలేజ్ సర్కిల్ ప్రాంతాల్లో పర్యావరణ అనురక్త కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ, పట్టణ సౌందర్యం, ప్రజా ఆరోగ్య సాధనకు శ్రీకారం చుట్టేలా ఈ కార్యక్రమాలు జరిగాయి. మొదట నూతనంగా గాంధీనగర్‌లో ఏర్పాటుచేసిన పార్కులో మొక్కల నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.*







**ధర్మవరం, ఆగస్టు 01 మనంన్యూస్ :** నేటి చెట్టు రేపటి శ్వాస అన్న నినాదంతో ప్రజలను మొక్కల పెంపకంలో చురుకుగా భాగస్వామ్యం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటం, గాలి నాణ్యతను మెరుగు పరచడం, పట్టణ సౌందర్యాన్ని పెంపొందించడం ద్వారా ధర్మవరం ప్రజలకు ఆరోగ్యంగా జీవించే వాతావరణం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అలాగే విశ్రాంతి, ఆరోగ్య పరిరక్షణ, సామాజిక కలయికకు అనువుగా రూపొందించిన ఈ హరిత ప్రాంగణంలో వాకింగ్ ట్రాక్‌లు, మొక్కల పెంపకానికి ప్రత్యేక జోన్లు, నీడతో కూడిన సీటింగ్ ఏర్పాట్లు ఉన్నాయన్నారు. అన్ని వయసుల వారికి అనువైన పౌర సదుపాయాలు ఏర్పాటు చేయబద్ధాయన్నారు. ఈ పార్క్ ప్రజలకు ప్రాణవాయువు సాఫల్యాన్ని, ఆరోగ్యంగా జీవించే అవకాశాన్ని అందించడమే కాక, హరిత ధర్మవరం వైపు ముందడుగుగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. పట్టణ సుందరీకరణకు మరో ముఖ్యమైన అడుగుగా,

మిగతా 2లో

## ప్రకాష్ రెడ్డికి నిద్రలో కూడా పరిటాల రవినే గుర్తుకొస్తున్నారు



- నెలకు ఒకసారి వచ్చి కార్యకర్తలను రెచ్చగొట్టి వెళ్తున్నారు
- వైసిపి మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం
- పాపం పేటలో పించన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత

**అనంతపురంఆగష్టు 1 మనంన్యూస్ప్రతినిధి :** వైసిపిమాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి తన భర్త దివంగత పరిటాల రవి తరచూ గుర్తుకు వస్తున్నారని దీనితో ఆయన నిద్రలో కూడా ఉలిక్కిపడి లేస్తున్నారని..


మిగతా 2లో

## సమయపాలన పాటించని రెవిన్యూ అధికారులు




**డి. హీరేహాల్ ఆగష్టు 1 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తహసిల్దార్ ,రెవిన్యూ ఇన్స్పెక్టర్‌గా ప్రతిరోజు సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా విధులకు హాజరవుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. విధులలో భాగంగా ఉదయం 10 గంటలకే ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన ఆ ఇద్దరు అధికారులు మాత్రం 11 గంటల తర్వాత కూడా హాజరుకాలేదని అన్నారు.ఆ అధికారుల కోసం ప్రజలు రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతు న్నాయి, ఈ మండలం జిల్లా కేంద్రానికి

మిగతా 2లో



## సజావుగా పెన్షన్లను పంపిణీ చేయాలి

- ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ
- నగరంలోని నవోదయ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసిన ఇంచార్జి జిల్లా కలెక్టర్

మిగతా 2లో



## ఆసుపత్రుల పనితీరు, అభివృద్ధి మెరుగుపరచాలి

**పుట్టపర్తి ఆగస్టు,01 మనంన్యూస్ :** జిల్లాలోని అన్ని ఆసుపత్రుల పనితీరు, అభివృద్ధి, నాణ్యతను మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో డిస్టిక్ క్వాలిటీ అస్సూరెన్స్ కమిటీ మీటింగ్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఆసుపత్రుల పనితీరు, వాటిని ఎలా అభివృద్ధి చేయాలని అందరిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యత పరిమాణాలను

మిగతా 2లో



# ఆసుపత్రుల పనితీరు, అభివృద్ధి మెరుగుపరచాలి



ఏ విధంగా అభివృద్ధి చేయాలని వారి వారి అభిప్రాయాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.జాతీయ నాణ్యత పరిమాణాలను అభివృద్ధి కొరకు చేయవలసిన పనులను, కన్స్ట్రక్షన్ లోని ఆస్పత్రుల పరిమితిని వాటికి కావలసిన స్థితిగతులను చర్చించి తగు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో కేంద్రము సర్టిఫై చేసిన ఆసుపత్రులు ఎన్‌జిఏఎస్, లక్ష్యం సర్టిఫై అయినా ఆసుపత్రులకు ఏరియా ఆసుపత్రి కదిరి, హిందూపూర్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్స్,( సబ్ సెంటర్స్)కి అవార్డులు ప్రధానం చేయడం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో 26 ఆసుపత్రులు, డిసిహెచ్ఎస్ పరిధిలో 2 ఆసుపత్రులకు అవార్డులు ఇవ్వడం జరిగింది.అలాగే కార్యక్రమంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గోడ పత్రాన్ని కలెక్టర్విడుదలచేశారు.ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫిరోజా బేగం, డిసిహెచ్ఎస్, అవార్డులు పొందినడాక్టర్లు,ఎమ్మెల్ హెచ్ పీ లు, ఏఎన్ఎంలు, హాస్పటల్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రకాష్ రెడ్డికి నిద్రలో కూడా పరిటాల రవినే గుర్తుకొస్తున్నారు

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని పాపంపేటలో శుక్రవారం ఉదయం ఆమె పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. రామాలయం వీధిలో ఇంటింటికి వెళుతూ లబ్ధిదారులను నేరుగా కలిసి పాత పెన్షన్లతో పాటు కొత్తగా మంజూరైన పింఛన్లు అందజేశారు. ప్రతినెల 1వ తేదీ సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకు వచ్చి పింఛన్లు అందిస్తున్నారా లేదా అని ఎమ్మెల్యే ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ఒకటవ తేదీ ఇంటి తలుపుతట్టి ఇస్తున్న ప్రభుత్వం తమదన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ప్రతి నెల 42 వేల మందికి సుమారు 19 కోట్ల రూపాయలతో పింఛన్లు అందిస్తున్నట్లు చెప్పారు. ఇప్పుడు కొత్తగా 631 పింఛన్లు మంజూరయ్యాయన్నారు. వీటికి అదనంగా 25 లక్షల 20 వేలు రూపాయలు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. పింఛన్లు అందుకుంటున్న వారి కళ్లలో ఆనందం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. చంద్రబాబు తమ పెద్ద కొడుకులా ఆదుకుంటున్నారని లబ్ధిదారులు చెబుతున్నారన్నారు. వైసిపి మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి రెండు రోజుల క్రితం చేసిన వ్యాఖ్యలపై ఆమె తీవ్రంగా స్పందించారు. ఆయన ఏ సమావేశం నిర్వహించినా పరిటాల రవి పేరు లేకుండా ఉండదన్నారు. ప్రకాష్ రెడ్డి సోదరులకు పరిటాల రవి నిద్రలో కూడా గుర్తుకొచ్చి వణుకు పుట్టిస్తున్నారన్నారు. ఆయన చనిపోయి 20ఏళ్లు అయినా వారికి ఆ భయం పోలేదన్నారు. ఐదేళ్లపాటు నియోజకవర్గంలో యధేచ్చగా, దోపిడీలు, దౌర్జ



న్యాలు చేసిన తోపు సోదరులు ఇప్పుడు కనిపించకుండా పోయారన్నారు. చిన్న కేసు నమోదైతేనే పారిపోయే ప్రకాష్ రెడ్డి... నెలకు ఒకసారి వచ్చి కార్యకర్తలను రెచ్చగొట్టి వెళ్తున్నారన్నారు. ఐదేళ్లలో మీరు చేసిన దౌర్జన్యాలు ఏంటో ప్రజలందరికీ తెలుసునన్నారు. పరిటాల రవి హత్యలు చేశారని నిత్యం ప్రచారం చేస్తున్న తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గత ఐదేళ్లలో అధికారం ఉండి కూడా ఎందుకు విచారణ చేసి నిజాలు నిగ్గు తేల్చలేదని ఎమ్మెల్యే సునీతమ్మ ప్రశ్నించారు. గతంలో కారు బాంబు పెట్టి 45 మందిని పొట్టన పెట్టుకున్న దుర్మార్గులు మీరు అంటూ ఆమె మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబును బాయిలో దూకమనడం కాదని... జగన్ రెడ్డి నీరు లేని బావిలో పడ్డా ఆయన చేసిన పాపాలు పోవన్నారు. జగన్ కూడా సూట్ కేస్ సిద్ధం చేసుకోవాలని.. త్వరలోనే జైలు తప్పదని పరిటాల సునీత హెచ్చరించారు.

# కేంద్రీయ విశ్వవిద్యాలయ విద్యార్థులకు అస్వస్థత

### అస్పత్రిలో పరామర్శించిన యూనివర్సిటీ డీన్, అధ్యాపకులు

**అనంతపురం ఆగష్టు 01 మనంన్యూస్ ప్రతినిధి:** అనంతపురం నగర శివార్లలోని కేంద్రీయ విశ్వ విద్యాలయ ఆవరణంలోని హాస్టల్ విద్యా ర్థులు పలువురు అస్వస్థతకు గురికాగా వెంటనే వారిని బుక్కరాయసముద్రం అస్పత్రికి తరలించారు. శుక్రవారం వారిని యూనివర్సిటి డీన్ తో పాటు అధ్యాపకులు పరామర్శించారు. ఈ సందర్భంగా యూనివర్సిటి ఉప కులపతి ఎస్.ఏ. కోరి మాట్లాడుతూ వేసవి సెలవుల అనంతరం జూలై 21న హాస్టల్ తిరిగి ప్రారంభిం చబడిందన్నారు. సీనియర్ విద్యార్థులు విశ్వ విద్యాలయంలో రిపోర్ట్ చేశారన్నారు. హాస్టల్‌లో ఉంటున్న సీనియర్ విద్యార్థులలో 223 మంది బాలురు కాగా, 273 మంది బాలికలు ఉన్నారన్నారు. వీరిలో మరికొందరు ఇంకా రిపోర్ట్ చేయాల్సి ఉందన్నారు. జూలై 30 నాటికి, ఎటువంటి ఆరోగ్య సమస్యలు నివేదించబడలేదన్నారు. బుధవారం నుండి కొత్తగా పిజి విద్యార్థులు చేరడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఇప్పటివరకు 23 రాష్ట్రాల నుండి 274 మంది విద్యార్థులు రిపోర్ట్ చేశారన్నారు. ఇంకా కొంతమంది రిపోర్ట్ చేయాల్సి ఉందన్నారు. గురువారం రాత్రి 43 మంది విద్యార్థులకు జలుబు, గొంతు ఇన్ఫెక్షన్లతో జ్వరం లక్షణాలు కనిపించాయన్నారు.. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులతక్కువగాఉండటంతోవారిని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు తీసుకెళ్లడానికి విశ్వవిద్యాలయం బస్సు, అంబులెన్స్ లను ఏర్పాటు చేసామన్నారు. 54 మంది విద్యార్థులలో 26 మంది ఒపీడీ కాగా, 17 మంది విద్యార్థులు అస్పత్రిలో అడ్మిట్ అయ్యారన్నారు. 17 మందిలో ఇద్దరు విద్యా ర్థులు మాత్రమే ఆస్తమా కారణంగా జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతుండటం వల్ల వారు వైద్యపరిశీలనలోఉన్నారన్నారు. మిగిలిన వారు హాస్టల్‌కు తిరిగి వచ్చారన్నారు. మిగిలిన విద్యార్థుల ఆరోగ్య పరీక్షలకు తమ విశ్వవిద్యాలయం బుక్కరాయ సముద్రం ప్రభుత్వ ఆసుపత్రిని అభ్యర్థించిందన్నారు. శుక్రవారం ఉదయం నుండి అస్పత్రి వైద్యులు విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్నార న్నారు. రాత్రి నుండి, విశ్వవిద్యాలయ సిబ్బంది, వార్డెన్లు వారిని పర్యవేక్షించే పనిలో ఉన్నారన్నారు.విద్యార్థులు23రాష్ట్రాల నుండి ప్రయాణాలు చేసి వచ్చారన్నారు.. వీరిలోచాలామంది ఈశాన్య ప్రాంతాల నుండి వచ్చినవారున్నారని, వాతావరణ పరిస్థితుల్లో వచ్చిన మార్పు కారణంగా వారు కొంత అస్వస్థతకు గురి కావడం జరిగిందన్నారు.కనుకహాస్టల్ఆహారంలోఎటువంటికల్తీజరగలేదన్నారు. తహసీల్దార్కూడాక్యాంపస్‌నుసందర్శించివివరాలుఅడిగి తెలుసుకున్నారన్నారు..

# సజావుగా పెన్షన్లను పంపిణీ చేయాలి

**అనంతపురం, కలెక్టరేట్ ఆగస్టు 01 మనంన్యూస్ :**

ఎన్టీఆర్ భరోసా పథకం కింద సజావుగా పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని నవోదయ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను ఇంచార్జి జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. లబ్ధిదారుల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏవైనా ఉంటే తెలపాలని, ప్రభుత్వం నుంచి ఏదైనా సహాయం అవసరమైతే చేస్తామని లబ్ధిదారులకు తెలిపారు. ముందుగా కే.ఉమాదేవి అనే లబ్ధిదారురాలికి 4 వేల రూపాయల వీడో పెన్షన్ ను ఇంచార్జి జిల్లా కలెక్టర్ అందించారు. అనంతరం గురుశాంతప్ప అనే లబ్ధిదారుడికి 4 వేల రూపాయల వృద్ధాప్య పెన్షన్‌నుఅందజేశారు.ఇంటి వద్దకే వచ్చి పెన్షన్లను అందజేయడం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం కింద అత్యంత ప్రతిష్టాత్మకంగా పెన్షన్ల పంపిణీ చేపట్టడం జరుగుతోందని, లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేయాలని అధికారులను, సచివాలయ ఉద్యోగులను



ఆదేశించారు.నగరపాలకసంస్థ డిప్యూటీ కమిషనర్ పావని,తహసిల్దార్హరికుమార్, స్థానిక నాయకులు బుగ్గయ్యచౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం అవసరం

కాలేజ్ సర్కిల్ వద్ద నిర్మించిన మన ధర్మవరం గార్డెన్‌ను మంత్రి అధికారికంగా ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణ, పట్టణ అభివృద్ధి, ప్రజల ఆరోగ్య ప్రయోజనం వంటి మూడు లక్ష్యాలను ఏకకాలంలో సాధించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు. మొక్కలు నాటడం అనేది కేవలం కార్యక్రమం కాదని, అది భవిష్యత్ తరాల కోసం మన బాధ్యతయని మంత్రి సూచించారు. కార్యక్రమం లో ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, బిజెపి పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, రూరల్ అధ్యక్షులు చంద్ర, టిడిపి పట్టణ అధ్యక్షులు పరిసె సుధాకర్, నాయకులు మహేష్ చౌదరి, ఫణి కుమార్, జనసేన నాయకులు రాజారెడ్డి, బిజెపి నాయకులు ఆకులేటి వీరనారప్ప, పోతుకుంట రాజు, బోయ పెద్ద లింగమయ్య బ్రదర్స్, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సమయపాలన పాటించని రెవిన్యూ అధికారులు

మారుమూల ప్రాంతం కావడంతో ఎవరు పర్యవేక్షిస్తారులే అన్న చందాగా ఇష్టానుసారంగా విధులకు హాజరవుతూ ఉన్నారు. ఇందుకు ఈ కార్యాలయంపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కావున ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు ఈ రెవెన్యూ కార్యాలయంపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి విదల పట్ల నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు ఆ కార్యాలయ సిబ్బందిపై శాఖా పరమైన చర్య తీసుకోవాలని మండల ప్రజలు కోరుచున్నారు. ఈ విషయంపై ఆ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ సాకే శ్రీనివాసులు మనం దినపత్రిక వివరణ కోరగా, ఈ విషయం మా దృష్టికి కూడా వచ్చింది ,విచారణ చేసి శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.



## జిల్లా ఎస్పీ పి.జగదీష్ సంకల్పంతో 17 మందికి కానిస్టేబుల్ ఉద్యోగాలు

ఏపీఎస్పీ విభాగాలలో ఉద్యోగాలు రావడం ముదావహం.గత ఏడాది... జిల్లా ఎస్పీ జగదీష్ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసిన నిరుద్యోగులకు స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో ఉచిత శిక్షణ ఇప్పించారు. కానిస్టేబుల్ ఈవెంట్స్‌లో అర్హత సాధించేందుకు అవసరమైన తర్ఫీదును సుశిక్షితులైన పోలీసు సిబ్బందిచే ఇప్పించారు. అంతేకాక కాంపిటేటివ్ ఎగ్జామ్స్ స్టడీ సెంటర్ అండ్ డిజిటల్ లైబ్రరీలో పరీక్షలకు ప్రిపేర్ అయ్యేందుకు మెటీరియల్, తదితర సామాగ్రిని అందుబాటులో ఉంచడంతో సద్వినియోగం చేసుకుని 17 మంది కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించడం విశేషం.

## బాబా శతజయంతి ఉత్సవాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఆహ్వానం

ఎస్.ఎస్ నాగానంద, సత్యసాయి సేవా సంస్థల అంతర్జాతీయ అధ్యక్షులు నిమిష్ పాండ్యా, కేంద్ర బొగ్గుగనులశాఖమంత్రి కిషన్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలుసుకొని పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో భగవాన్ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేయాలని ఆహ్వానం పలికారు. దాదాపు అరగంటసేపు ట్రస్ట్ సభ్యులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా భగవాన్ సత్యసాయిబాబాతో తనకు ఉన్న సాన్నిహిత్యం పై నెమరు వేసుకున్నారు. భగవాన్ బాబా వారితో గడిపిన చిరస్మరణీయ క్షణాలను గుర్తు చేసుకున్నారు. శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలను ప్రధానమంత్రికి ట్రస్ట్ సభ్యులు వివరించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మోడీ శతాబ్ది ఉత్సవాలకు విచ్చేసి భగవాన్ సత్య సాయిబాబా ఆశీస్సులు పొందుతానని ట్రస్టు సభ్యులకు హామీ ఇచ్చినట్లు తెలిసింది.

# పేదోళ్ల ఆత్మ గౌరవాన్ని పెంచుతున్న పింఛన్



### నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాలవ

**రాయదుర్గం ఆగస్టు 1 మనంన్యూస్ :** ప్రభుత్వం అందిస్తున్న పింఛన్ అటు సమాజంలో ఇటు కుటుంబంలోనూ పేదోళ్ల ఆత్మ గౌరవాన్ని పెంచుతోందని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మంది పేదలకు ఈనెల నుండి కొత్త పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతోందన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో 637 మందికి కొత్త పెన్షన్లు మంజూరయ్యాయనీ శుక్రవారం రాయ దుర్గం మండలం, 74- ఉడేగోళం గ్రామంలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పేర్కొన్నారు. కొత్త పింఛన్లతో ప్రతి నెల సుమారు రూ.25 లక్షలు అదనంగా పేదలకు అందు తుందన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలోనే 37,050 మందికి రూ.16 కోట్ల 13 లక్షలు ప్రతినెల ఇవ్వటం జరుగుతొందన్నారు. వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు, మంచానబడిన అస్వస్థులకు ఈ సొమ్ము అందిస్తున్నట్లు వివరిం చారు. ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నా... ఇంత పెద్ద ఎత్తున పెన్షన్లు పంచుతున్న ప్రభుత్వం భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వమేనని గర్వంగా చెపుతున్నామన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు పేదలపై ఉన్న ప్రేమాభిమానాలు తెలియచేస్తోందన్నారు. లక్షలాది మంది లబ్ధిదారులకు ప్రతి నెల ఇంటి వద్దకే వెళ్ళి అందజేయడం జరుగుతోందన్నారు. ఒకవేళ ఒకటోతేదీ ఆదివారం వస్తే... 30వ తేదీ శనివారం ఒకరోజుముందేపెన్షన్లుపంపుతున్నట్లు వివరిం చారు. రాష్ట్రంలో కొలువుదీరిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి,ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడుకు పేదల ఆశీస్సులు, బడుగు, బలహీన వర్గాల ఆదరాభిమానాలు చిరకాలం దండిగా, మెండుగా ఉంటాయని తాను బలంగా విశ్వసిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కరుబ హనుమంతు, మాజీ జెడ్పిటిసి విజయ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జి వాల్మీకి సిద్దప్ప,కాటా వెంకటేశు లు,గురు సిద్దప్ప తదితరులు పాల్గొన్నారు.



# తల్లి పాలు బిడ్డకు అమృతంతో సమానం

**గోరంట్ల ఆగస్టు 01 మనం న్యూస్ :** ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి వారంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు జరుపుకుంటాం. నవజాత శిశువుల సరైన అభివృద్ధికి తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం వారోత్స వాల ముఖ్య ఉద్దేశం. ప్రస్తుత ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం తల్లిపాల కంటే మెరుగైన ఆహారాన్ని తయారు చేయలేక పోయింది. అందుకే తల్లిపాల విశిష్టతను వివరిస్తూ ఏటా ఆగస్టు 1 వ తేదీ నుంచి 8వ తేదీ వరకు తల్లిపాల వారోత్స వాలు నిర్వహిస్తారు. సోమందేపల్లి ప్రాజెక్ట్ సిడిపిఓ శాంత లక్ష్మీ ఆదేశాల మేరకు గోరంట్ల మండలం బూదిలి సెక్టార్ లో చిన్నారం పల్లి, కాగాని పల్లి అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ మంజుల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 1 వ తేదీ నుండి 8 వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చిన్నారం పల్లి, కాగాని పల్లి అంగన్వాడీ కేంద్రాలలో తల్లులకు తల్లి పాల



ప్రాముఖ్యత గురించి సూపర్వైజర్ మంజుల తెలియచేస్తూ.... 1వ తేదీ శుక్రవారం నుంచి 8వ తేదీ వరకు 'అంతరాలు లేకుండా అందరికీ తల్లి పాల మద్దతు' అనే నినాదంతో ఈ వారోత్సవాలను అంగన్వాడీ కేంద్రాల్లో చదివే పిల్లల తల్లులు, కుటుంబ సభ్యుల సమక్షంలో నిర్వహిస్తున్నామని, బిడ్డ పుట్టిన గంట లోపు ముర్రుపాలు పట్టించాలని, బిడ్డకు ఆరు నెలలు నిండే వరకు కేవలం తల్లి పాలను మాత్రమే ఇవ్వాలని,మొదటి ఆరు నెలలు ప్రత్యేకంగా తల్లిపాలు ఇవ్వడం, రెండేళ్ల వరకు తల్లి పాలను కొనసాగించడంతో పాటు, సురక్షితమైన పోషకాహా రాన్ని అందజేయాలని, పోషకాహార లోపానికి వ్యతిరేకంగా ఒక శక్తివంతమైన రక్షణ కవచాన్ని అందించడానికి పిల్లల్లో మెదడు అభివృద్ధి పరచడానికి తప్పనిసరిగా రెండు సంవత్సరాలు తల్లిపాల పోషణ అవసరమని,నేడు సౌందర్యం తగ్గుతుందని కొందరు, ఇతర కారణాలతో పుట్టిన నెల రోజులకే పోత పాలు పట్టిస్తున్నారని,కొందరు మూఢ నమ్మకాలతో పుట్టిన రెండు, మూడు రోజుల వరకూ తల్లిపాలను ఇవ్వడం లేదని, ఈ నేపథ్యంలో బిడ్డకు తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన, చైతన్యం కలిగించేందుకు మాతా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాడ వాడలా ర్యాలీలు, సదస్సులు నిర్వహిస్తోంది. ఇంటింటికీ వెళ్లి అంగన్వాడీ, వైద్య ఆరోగ్య శాఖలు మాతా శిశు మరణాలు గణనీయంగా తగ్గించేందుకు సంపూర్ణ ఆరోగ్యానికి తల్లి పాలే శ్రేయస్కరమని ప్రచారం చేస్తున్నాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ కార్యకర్తలు,, పిల్లల తల్లి తండ్రులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు పాల్గొన్నారు

# నేడే అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకము అమలు

### - అర్హులైన ప్రతి ఒక్కరికి అన్నదాత సుఖీభవ - మండల వ్యవసాయ అధికారి పృధ్వి

**బెలుగుప్ప ఆగస్టు 1 మనంన్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా రైతుల కొరకు తీసుకున్న కార్యక్రమం అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకాన్ని రేపు మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించి రైతుల ఖాతాల్లోకి నగదు జమ చేస్తున్నారని మండల వ్యవసాయ అధికారి పృధ్వి పేర్కొన్నారు. ఈ పథకం క్రింద బెలుగుప్ప మండలంలోని 8262 మంది రైతు కుటుంబాలకు సంవత్స రానికి 20, 000 చొప్పున మూడో విడతల్లోజమచేయడంజరుగుతుం దని మండల వ్యవసాయ అధికారి పృధ్వి సాగర్ తెలిపారు. మొదటి విడత 7000 రూపాయలు రెండవ విడత 7000 రూపాయలు మరియు మూడో విడత 6000 రూపాయలు జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మొదటి విడత గానురూపాయలు5,78, 34000. 00 బెలుగుప్ప మండలానికి విడుదల చేయడం జరుగుతుంది. బెలుగుప్ప మండలం లో ఇంకా 245 మంది రైతుల యొక్క బ్యాంకు ఖాతాలు ఎన్‌పిసిఐ ఇనాక్టివ్‌లో ఉన్నవి. ఈ బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేసి తరువాత డ్రా చేసిన యెడల బ్యాంకు ఖాతాలు యాక్టివ్ అవుతాయి. 45 మంది బ్యాంకు ఖాతాలకు ఆధార్ సీడింగ్ కాలేదని, అట్టి రైతులు సంబ ంధిత బ్యాంకు నందు గాని లేదా పోస్ట్ఆఫీస్ నందు గాని వారి బ్యాంకు ఖాతాకు ఆధార్ కార్డును అను సంధానం చేసుకోవా లని తెలిపారు.



ఈ 293 మంది రైతుల వివరములు సంబంధిత గ్రామంలోని రైతు సేవా కేంద్రాలలో పొందవచ్చని తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా పథకం కింద వితంతు స్పౌస్ కేటగిరీలో పింఛన్ల పంపిణీ

**లేపాక్షి ఆగస్టు 1 మనం న్యూస్:** లేపాక్షి మండలం కోడిపల్లి గ్రామ పంచాయతీ లోఎన్టీఆర్ భరోసా పథకం కింద వితంతు స్పౌస్ కేటగిరీలోపింఛన్లు23విడుదలఆయన సందర్భంగా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు కూటమి నాయకులందరూ మాట్లాడుతూ పెన్షన్ తీసుకునే భర్తలను కోల్పోయిన మహిళలను ఈ కొత్త లబ్ధిదారులు స్పౌస్ పెన్షన్ కేటగిరీ



జాబితాలో చేర్చడం వలన ఎంతో మంది నిరుపేద వితంతు మహిళలకు ఆర్థికంగా అండగా నిల వనుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే క్రొత్త పెన్షన్ లను విడుదల చేయనుంది. క్రొత్త పెన్షన్ ల ద్వారా మరింత మంది లబ్ధిపొ ందనున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఎంపీటీసీ గంగాధర్ ఎం నాగరాజు గంగిరెడ్డి జయ కృష్ణారెడ్డి రాజశేఖర్ రెడ్డి బిజెపినాయకుడుబద్రి జనసేన నాయకులు చంద్ర శివ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వీర జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని పరామర్శ

### బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్



**గోరంట్ల ఆగస్టు 01 మనంన్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ 31 తేదీ గురువారం రాత్రి గోరంట్ల మండలం కల్లి తండాకు చెందిన వీర జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని పరా మర్శించి, మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ గారిని గోరంట్ల మండల అధ్యక్షులుబోయ లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో మండల బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించి వినాయకుడి చిత్రపటాన్ని జ్ఞాపిక అంద జేసారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వవర్ధన్ రెడ్డి, రాష్ట్ర యువ మోర్చా అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ, గోరంట్ల మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, జనరల్ సెక్రెటరీ హరికృష్ణ, సునీల్ వైట్ల, పుట్టపర్తి రామంజి, పూల గంగాధర్, శంకర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, భజంత్రీ శంకర, జయరాం నాయక్, పుట్టపర్తి మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, ఆర్మీ హేమేందర్, వెంకటాచలం, హరీష్, మహిళా నాయకురాలు రామంజమ్మ, ముంతాజ్ అమ్మ, లక్ష్మి, పార్వతి బాయ్, తదితరులు పాల్గొన్నారు

# ఐసిడీఎస్ పీడీగా ప్రమీల బాధ్యతల స్వీకరణ



**పుట్టపర్తి ఆగస్టు 01 మనంన్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా ఐసీడీఎస్ పీడీగా ప్రమీల బాధ్యతలు చేపట్టారు. ఏపీపీఎస్సీ ద్వారా ఎంపికైన ఆమె 2008లో సీడీపీఓగా ఉమ్మడి చిత్తూరు జిల్లా సత్యవేడులో నియమితులయ్యారు. అక్కడినుంచిగిరి,చంద్రగిరి,అన్నమయ్యజిల్లా పీడీ కార్యాలయం, పుత్తూరులో పని చేశారు.పదోన్నతిపై శ్రీ సత్యసాయి జిల్లా పీడీగా వచ్చారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన పీడీ ప్రమీలను ఆ శాఖ సీనియర్ సీడీపీఓ నాగమల్లేశ్వరి ఆధ్వర్యంలోసీడీపీఓలుధనలక్ష్మి,రాధిక,ఇతరప్రాజెక్టులసీడీపీఓలు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# జరిపిటి ప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సాయం

**ఒడిచెరువు, ఆగష్టు 01,మనంన్యూస్:** మండల పరిధిలోని దిగువపల్లి గ్రామానికి చెందిన జరిపిటి ప్రసాద్ అనారోగ్య కారణాలతో మృతి చెందాడు. ప్రసాద్ కుటుంబం వైద్య చికిత్సల కోసం ఉన్న డబ్బులు ఖర్చు కావడంతో జరగాల్సినకర్మకాండకార్యక్రమాలకుఆర్థికంగాచాలా ఇబ్బందులు పడుతున్నట్లు తెలుసుకున్న స్థానిక వడ్డెర సంఘం నాయకులు స్పందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియచేసారు. విరాళాల రూపంలో సేకరించిన రూ. 16,000ఆర్థికసాయంఅందించారు.టిడిపి నాయకులు డాక్టర్ జాకీర్ అహ్మద్, బాలకృష్ణారెడ్డి, సంఘాల శ్రీనివాసులతోపాటు వడ్డెర సంఘం మండల అధ్యక్షులుఇడగుట్లఆంజనేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అడ్వకెట్ మంజునాథ్, రాష్ట్రప్రచారకార్యదర్శి కన్వీనర్ దండగల చెన్నకేశవులు, గౌరవ సలహాదారులు కుంచెపు శ్రీనివాసులు, ఎంపీటీసీ శ్రీనివాసులు, వడ్డెర కులస్థులు గంగులప్ప, ఆంజనేయులు, అన్నదాత రాజు, మస్తానమ్మ, చలపతి పాల్గొన్నారు.



# ఏపీలో పింఛన్ విధానం దేశానికి ఆదర్శం

### అనంతపురం బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు కృష్ణయ్య



**గార్లదిన్నె ఆగస్టు 1 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే అత్యుత్తమ పెన్షన్ విధానం అమలు చేస్తుందని అనంతపురం బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు ఆవుల కృష్ణయ్య పేర్కొన్నారు. మండలం పరిధిలోని మర్తాడు గ్రామంలో ఆవుల కృష్ణయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనం తపురం బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు ఆవుల కృష్ణయ్య మాట్లాడుతూ ప్రతి కుటుంబం సుఖంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమ న్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారమే ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్లు పంపిణీ చేస్తున్నా మని, రాష్ట్రంలో నెలకు సుమారు రూ.2,700 కోట్లు, సంవత్సరానికి 33 వేల కోట్లు ఖర్చుచేస్తోందనివివరించారు.దివ్యాంగులఆత్మగౌరవం కోసం రూ. 6,000 పెన్షన్ ఇస్తున్నామన్నారు. ప్రజల బాధలు తెలుసుకునేందుకు ప్రతి నెలా పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారని ఆయన అన్నారు.ఈ కార్యక్ర మంలో మం డలం మాజీ కన్వీనర్ గోరికాటి వెంకటేష్, మాజీ ఉప సర్పంచ్ చల్ల నాగ రాజు, క్లస్టర్ 1 ఇంచార్జ్ ఆవుల శ్రీనివాసులు, యూనిట్ ఇంచార్జ్ కొచ్చేరువు వెంకటేష్, టిడిపి మండల అధ్యక్షులు మధుమంచి శ్రీధర్, మండల ఎస్సీ సెల్ సెక్రెటరీ బూడిద కిష్ట, ఉప్పర రమేష్, నల్లాని తాతయ్య, లోడుగు ఎల్లప్ప , రామచంద్ర, బిరే సుబ్బన్న, వెంకటరాముడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కానిస్టేబుల్‌గా ఎన్నికైన రైతు బిడ్డ



పవన్ కుమార్

**లేపాక్షి ఆగస్టు 1 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుక్రవారం రోజున విడుదల చేసిన కానిస్టేబుల్ ఫలితాలలో లేపాక్షి మండలం కె.బసవన్నపల్లి కి చెందిన కురుబ నాగరాజు సరోజమ్మ ల కుమారుడు పవన్ కుమార్ ఉమ్మడి అనంతపురం జిల్లా 58వ ర్యాంక్ సాధించి సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపిక అవ్వడం జరిగింది. ఈ సంద ర్భంగా కానిస్టేబుల్‌గా ఎన్నికైన పవన్ కుమార్ మనం న్యూస్‌తో మాట్లాడుతూ ఈ విజయం నా తల్లిదండ్రులు ప్రోత్సాహం వల్ల వచ్చిన విజయంగా తెలుపుతూ తల్లిదండ్రులు నిత్యం వ్యవసాయం చేస్తూ నన్ను,నా చెల్లెలను చదివి%శ%చడం జరిగింది. చదువు 10వ తరగతి వరకు వివేకానంద జిల్లా పరిషత్తు పాఠశాలలో , ఇంటర్మీడియట్ హిందూపురం బాలయేసు కళాశాలలో,ఎల్ ఎల్ బి. ఎస్ కె యూనివర్సిటీ నందు చేసినట్లు తెలిపారు. తల్లిదండ్రుల కష్టం చూసి ఒక ఉన్నత స్థాయి ఉద్యోగం పొందాలని చదవడం జరిగింది సబ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగ్యానికి సైతం చదవడం జరిగింది అయితే కొద్దీ లో ఆ ఉద్యోగం చేజారింది అయినను నిరాశ చెందకుండా కృషి చేసినందుకు కానిస్టేబుల్ ఉద్యోగం రావడం సంతోషం అని తెలిపారు.తన చెల్లెలు సైతం ఎమెస్సి చేసి ప్రస్తుతం హిందూపురంలో ఒక ప్రైవేటు కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తుంది అని తెలపడం జరిగింది. కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన పవన్ కుమార్ ను గ్రామస్తులు అభినందించారు.

# ఎన్టీఆర్ పెన్షన్లు పంపిణీ

**ఆత్మకూరు ఆగస్టు 01 మనంన్యూస్ :** మండలంలో శుక్రవారం ఎన్టీఆర్ పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు మండల టిడిపి నాయకులు ఆయా గ్రామాల సచివాలయ సిబ్బంది లతో కలిసి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు మండల టిడిపి కన్వీనర్ ముట్టాల శ్రీనివాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో భర్త చనిపోయిన భార్యలకు పింఛన్ మంజూరు కావాలంటే సంవత్సరాలు పట్టేది కూటమి ప్రభుత్వంలో భర్త చనిపోయిన నెలరోజులకే వితత్తుపెన్షన్ మంజూరు అయిందని హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాయకులు కందుల ఓబుల పత్తి హేచ్ బ్రాహ్మణ నాయకుల ఆనంద్ ఇంకే ఆనంద్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు



# జాతీయ అవార్డు గ్రహీత డిజైనర్ నాగరాజుకు కూటమి నేతల సన్మానం



### ఫోన్ ద్వారా అభినందించిన మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూరి

**ధర్మవరం ఆగస్టు 01 మనంన్యూస్ :** మాజీ శాసనసభ్యులు సభ్యులు వరదాపురం సూర్యనారాయణ సూచన మేరకు కూటమి నేతలు చేనేత డిజైన్ డెవలెప్మెంట్ జాతీయ అవార్డు గ్రహీత జూజారు నాగరాజును శుక్రవారం ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చరవాణి ద్వారా మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూర్యనారాయణ డిజైనర్ నాగరాజుకు శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో తాను ధర్మవరం వచ్చి వ్యక్తిగతంగా కలిసి సన్మానం చేస్తానని ఆయన చెప్పారు. మీలాంటి వారు ధర్మవరానికే కాదు దేశానికే గర్వకారణమని వరదాపురం సూరి పేర్కొన్నారు. దాదాపు 200 ఏళ్ల క్రితం లేపాక్షి లత మండపం నుండి ప్రారంభమైన ధర్మవరం చేనేత పట్టు చీరలు డిజైన్ ను నూతన వరవడిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడమంటే అది నాగరాజు కృషి, పట్టుదల తోనే సాధ్యం అయ్యిందని గోనుగుంట్ల సూర్యనారాయణ నాగరాజును అభినందించారు. భవిష్యత్ లో మహిళల అభిరుచులకు అనుగుణంగా మరిన్ని నూతన డిజైన్లు రూపొందించి అంతర్జాతీయ స్థాయిలో ధర్మవరం పట్టు,చేనేత చీరలకు గుర్తింపును తీసుకుని రావాలని నాగరాజును కోరారు.. అందుకు అవసరమైన సహాయ సహకారాలు తాను అందిస్తానని సూరి హామీ ఇచ్చారు. నాగరాజును అభినందించిన వారిలో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కోశాధికారి అంజన రెడ్డి, తెలుగు మహిళ మాజీ రాష్ట్ర కార్యదర్శి సాహెబి, టీడీపీ నేత బోడీగల గిరిధర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.నారాయణ స్వామియాదవ్,బీజేపీ నాయకులు రాప్తాటి రాము, చింత జగదీష్, గందమనేని నారాయణ స్వామి, తెలుగుదేశం సీనియర్ నాయకులు గోపాల కృష్ణ, రంగ నాయకులు,శీన,మాబు,పోతుకుంట మధు, పోతలయ్య, దర్శినమల నాగరాజు, గొడ్డుమర్రి కిష్టా, నారాయణ, గొట్లూరు వీరానారప్ప, బాలాజీ పాల్గొన్నారు.

# ధర్మవరంలో రూ.60 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- సమగ్ర సంక్షేమం - పట్టణ అభివృద్ధి
- పేదల రక్షణే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం
- ధర్మవరంలో వడ్డీ దందాలకు ఇక తాళం వడ్డీ మాఫియా దార్లపై పీడీ యాక్ట్
- రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్



**ధర్మవరం, ఆగస్టు 01 మనంన్యూస్ :** ధర్మవరం పట్టణంలో శుక్రవారం నిర్వహించిన పలు కార్యక్రమాలలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొని, పలు సంక్షేమ, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ముందుగా ఎన్టీఆర్ భరోసా పథకం కింద కొత్తగా మంజూరైన స్పౌజ్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి స్వయంగా పాల్గొన్నారు. ధర్మవరం నియోజక వర్గంలో 633 మందికి కొత్త స్పౌజ్ పెన్షన్లు మంజూరవ్వగా, అందులో ధర్మవరం పట్టణానికి చెందిన 217 మంది లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి, పెన్షన్లు అందజేశారు. ప్రతి లబ్ధిదారుతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యలు, జీవన పరిస్థితులపై అవగాహన పొందారు. పెన్షన్‌లు కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాక, ప్రభుత్వ శ్రద్ధకు, మానవీయ సంబంధానికి గుర్తుగా నిలుస్తాయని మంత్రి పేర్కొన్నారు. సమాజంలోని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు గౌరవం చూపించే విధంగా వారి చెంతకు తాము స్వయంగా వెళ్లి అందిస్తున్న పెన్షన్‌లు, తమ పాలన ప్రజల జీవితాలకు ఎంత దగ్గరగా ఉందనేది నిరూపిస్తు న్నాయన్నారు. పట్టణంలోని 7వ వార్డులో రూ.60 లక్షల నిధులతో చేపట్టిన సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, పైపు లైన్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. శానిటేషన్ లోపాలు, కనెక్టివిటీ సమస్యలు వంటిసమస్యలుఎన్నోసంవత్సరాలుగా పరిష్కా రానికి నోచుకోలేదని, వాటిని అధిగమించేందుకు తమ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బం దులు తలెత్తకుండా, దీర్ఘకాలిక మౌలిక వసతులు కల్పించే దిశగా ఈ ప్రాజెక్ట్ ముఖ్యమైన అడుగని చెప్పారు. నాణ్యతపై రాజీపడకుండా, వరదలను తట్టుకునే విధంగా మౌలిక నిర్మాణాలు ఉండాలని కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి, ధర్మవరం పట్ట ణంలో పెరిగిపోతున్న వడ్డీ మాఫియా వ్యవహా రంపై తీవ్రంగా స్పందించారు. అధిక వడ్డీలు వసూలు చేసి పేద ప్రజలను ఆర్థికంగా, మానసి కంగా వేధిస్తున్న వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగానికి ఖచ్చిత మైన ఆదేశాలు ఇచ్చారు. ఇకపై అక్రమ వడ్డీ వసూళ్ల పేరుతో బాధితులను వేధిస్తే, వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయిస్తామని హెచ్చరించారు. పోలీసులు ఎవ్వరైనా వడ్డీ వ్యాపారులకు మద్దతుగా వ్యవహరించాలను కుంటే,తననియోజకవర్గంలోఅటువంటి పోలీసుల కు చోటు లేదన్నారు. కార్యక్రమంలో జనసేన



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మార్కెట్ యార్డు ఛైర్పర్సన్ అంబటి అరుణ శ్రీ, మునిసిపల్ ఈ.ఈ. సాయి కృష్ణ, డి.ఈలు ప్రభుదాస్,వీరేష్, టి.పి.ఆర్.ఓ విజయ్ భాస్కర్, సచివాలయ సిబ్బంది,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, పట్టణ బీజేపీ అధ్యక్షులు జింక చంద్ర, రూరల్ అధ్యక్షులుచంద్ర,బిజెపి మైనారిటీ సెల్ నాయకులు నబి రసూల్, జిల్లా కార్యదర్శి డోలా రాజారెడ్డి, గిర్రాజునగేష్,పామిశెట్టిశివశంకర్,టిడిపి నాయ కులుపల్లపురవీంద్ర,శ్రీనివాసులు,జనసేన నాయ కులు రాజారెడ్డి, శీనా పెద్ద లింగమయ్య బ్రదర్స్, నారప్ప, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పెన్షన్ లబ్ధిదారుల కళ్లల్లో ఆనందం చూడాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

### - టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి

**గుడిబండ,ఆగస్టు 01,మనంన్యూస్:** ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకం లబ్ధిదారుల కళ్లల్లో ఆనందం చూడాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి తెలిపారు. గుడిబండ మండలం ఎస్. రాయపురం గ్రామపంచాయతీలో కొత్తగా మంజూరైన స్పౌజ్ పెన్షన్ లబ్ధిదారులకు ఆయన చేతులమీదుగా నగదు పంపిణీ చేసారు. అనంతరం ఇటీవలే ఎలుగుబంటి దాడిలో గాయపడిన డీలర్ బూతురాజు నివాసంచేరుకునిడీలర్‌నుపరామర్శించి తన ఆరోగ్యం పట్ల అడిగి తెలుసుకు న్నారు.త్వరగా ఆరోగ్యావంతంగా కోలుకుని ప్రజా సేవకు అంకితం కావాలని ఆయన ఆకాంక్షించారు.కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపారు. తెలుగు దేశంపార్టీచేస్తున్నఅభివృద్ధినిచూసి మాజీ వాలంటీర్ వైయస్సార్సీపి నాయకుడు ప్రవీణ్ శ్రీనివాస్ మూర్తి సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరాడు.ఈ కార్యక్రమంలోటిడిపినాయకులు రామతమ్మన్న, డాక్టర్ కృష్ణమూర్తి,నాగేంద్రప్ప, రంగధామప్ప, ఈరన్న, నటరాజ్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# కొత్తగా మంజూరైన ఎన్టీఆర్ పెన్షన్ పథకం లబ్ధిదారులకు నగదు పంపిణీ

### - రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికార సమితి కన్వీనర్ పాండురంగప్ప

**రొళ్ల,ఆగస్టు 01,మనంన్యూస్:** ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకం ద్వారా కొత్తగా మంజూరైన పింఛన్ నగదును లబ్ధిదారులకు శుక్రవారం ఉదయం పంపిణీ చేసినట్లు రాష్ట్ర కుంచిటి వక్కలిగరసాధికారత కన్వీనర్ వి.ఎం పాండురంగప్ప తెలిపారు.ఈ సందర్భంగా అయనఅట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టినపెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా స్పౌస్ క్రింద రోళ్ళ మండలం నకు 141 మందికి కొత్తగా పెన్షన్ నిధులు విడుదలైన పెన్షన్ నగదునులబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. హులీకుంట పంచాయితీ గిడ్డబొమ్మనహళ్ళి,వన్నారనహళ్ళి గ్రామాలలో లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పెన్షన్ లబ్దిదారుడు భర్త మరణించిన వారి కుటుంబంలో భార్యకు కొత్తగా పెన్షన్ మంజూరు కావడంతో లబ్దిదారులకు నగదు పంపిణి చేసినట్లు పాండు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇఓఆర్ డి, హులీకుంట సచివాలయం సిబ్బంది, పంచాయితీ సెక్రెటరీ, అగ్రికల్చరల్ అసిస్టెంట్, వీఆర్ఓ,గిడ్డబొమ్మన హళ్ళి గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# పేదల ముఖంలో నవ్వు చూడాలి : అందుకే సూపర్ సిక్స్ పథకాలు

## సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**నల్లచెరువు ఆగస్టు 01 (మనంన్యూస్) :** పేద కుటుంబాల మోహాల్లో నవ్వు చూడాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టారని కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు.శుక్రవారం ఎంపీడీవో రఘునాథ్ గుప్తా,మండల తెదేపా కన్వీనర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజర య్యారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయనకు ఘనస్వాగతం పలికారు.అనంతరం మండల వ్యాప్తంగా నూతనంగా మంజూరైన 61 పెన్షన్లను వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు అంద జేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఖజానాపై భారం పడుతున్నప్పటికీ విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు ప్రవేశపెట్టిన భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని నారా చంద్రబాబు నాయుడు ఆయన ఆశయాలతో అమలపరుస్తున్నారని తెలిపారు.పేదల ముఖంలో నవ్వులు చిందించాలనే ఉద్దేశంతోనే పెన్షన్లు పెం చడం,సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం వంటి సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు.గత వైసిపి ప్రభుత్వం రూ.1000 పెంచడానికి ఐదేళ్లు పట్టింద న్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో భాగంగా అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే మూడు నెలలది కలిపి రూ. 7,000 పెన్షన్ అందిం చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతు ందన్నారు. దీపం పథకం,డీఎస్సీ నియామకం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను చూసి ఓర్వుకోలేని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారనితెలిపారు.పి-4 కార్యక్రమంతో బడుగు బలహీన వర్గాల పేద కుటుంబాలకు ఎంతో చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు.పేదలకు న్యాయం జరుగుతుంటే ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి ఓర్వలేని స్థితిలో ఉన్నారన్నారని వాపోయారు. 75 ఏళ్ల వయసున్న చంద్రబాబు నాయుడు, 40 ఏళ్ల రాజకీయ చరిత్ర ఉన్న సమస్థవంతమైన నాయకుడి పాలనను అసమర్థవంతమైన నాయ కుడు జగన్మోహన్ రెడ్డి విమర్శలు చేస్తుంటే హాస్యాస్పందంగా ఉందన్నారు.లిక్కర్ మాఫియా పై వచ్చే డబ్బులపై ఆధారపడుతున్న నాయకులు కూడాచంద్రబాబునాయుడు పాలనపై బురదజల్లితే చూస్తూఊరుకోమన్నారు.తప్పులుచేశారని ఆధారా లతో జైలుకు పంపితే అక్రమ కేసులు అనడం జగన్మోహన్ రెడ్డి పరాకాష్టకు నిదర్శనమన్నారు.కక్ష సాధింపు చర్యలు ఎవరు చేస్తున్నారో రాష్ట్ర మొత్తం చూస్తోందని చంద్రబాబు నాయుడు పాలన కక్ష సాధింపు పాలన అంటే జగన్మోహన్ రెడ్డి మూర్ఖ త్వమేనని ఎద్దేవా చేశారు. దేశంలోనే తెలుగు జాతిని అగ్రస్థానంలో నిలపాలన్న ఆశయంతో ముందుకు వెళుతున్న చంద్రబాబునాయుడుపై ఇటువంటి ఆరోపణలు చేయడం జగన్మోహన్ రెడ్డి నీచపు రాజకీయానికి నిదర్శనమన్నారు.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వాక్యాలకు వత్తాసు పలకడం, ఆయన మాటలను సమర్థించడంతో జగన్మోహన్ రెడ్డికి రప్ప రప్ప అని మైండ్ దొబ్బిందని రాష్ట్ర ప్రజల అనుకుంటున్నారని వాపోయారు.రాష్ట్రం అభివృద్ధిచెందుతుంటేసహకరించకుండా విమర్శలు చేయడం ఇకనైనా మానుకోవాలని హెచ్చరించారు. అనంతరం మండల కేంద్రంలో నూతనంగా నిర్మి స్తున్న సీతారాముల వారి ఆలయాన్ని సందర్శించి స్వామివారి దర్శనం అందుకున్నారు.కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాదలపల్లి అబ్దుల్ ఖాదర్,బషీర్ అహ్మద్, దాదెం శివారెడ్డి, మాజీ జెడ్పిటిసి నాగభూషణ నాయుడు, మాజీ ఎంపీపీ తాటిచర్ల మహబూబ్ సాబ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వత్ నాయుడు,మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు అంజనప్ప,లక్ష్మీపతి నాయుడు,జక్కు లక్ష్మీనారా యణ, సతీష్ నాయుడు, బేకరీనాగరాజు,తెలుగుయువతఅధ్యక్షుడు గుత్తాప్ర సాద్,దేవళం వేణు,గుత్తి చంద్ర, నరసింహారెడ్డి, తలమర్లవంఢ్లపల్లిసర్పంచ్‌హర్షవర్ధన్ నాయుడు, మీద పంచాయతీ సర్పంచ్ పంచరత్నమ్మ, తదితరు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు,ఎంపీడీవోరఘునాథ గుప్తా, తాహ సిల్దార్‌జమానుల్లాఖాన్,ఈవో ఆర్‌డి శకుంతల,ఏవో రామకృష్ణ,సిహెచ్ రామచంద్ర రెడ్డి, వెలుగు ఏపీఎం రమణప్ప, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేత



**అనంతపురం, ఆగస్టు 01, మనంన్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి ఆధ్వర్యంలో పేద కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను అందించారు. అనంతపురం నగరంలోని సంగమేష్ నగర్ కు చెందిన నగేష్, వనజ దంపతులు.. నగేష్ కొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నాడు. భార్య పోషణతో కుటుంబం భారమైంది. వారి పరిస్థితిని గమనించి నిర్మలమురళి శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని రెండు నెలలకు సరిపడా 36 రకాల నిత్యవసర సరుకులను వారి నివాసంలో అందించారు. ట్రస్ట్ సభ్యులు రుమళ్ళ హరినాథ్ వారి సతీమణి శ్రీమతి రుమళ్ళ కావేరి వారి కుమారుడు చిరంజీవి శ్రీదీప్ పుట్టినరోజును పురస్కరించుకొని ఈ కార్యక్రమానికి సహకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. అవసరంలలో ఆపదలోన ఉన్నవారికి వీలున్న ప్రతి ఒక్కరు సహాయం చేయాలని కోరారు. అనారోగ్యంతో బాధపడుతున్న నగేష్ ఆరోగ్యం కుదుటపడి మంచి జీవితాన్ని అనుభవించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. వీలున్న ప్రతి ఒక్కరు నగేష్ లాంటి కుటుంబాలకు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు లక్ష్మి, సుమిత్ర పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గ స్థాపన కార్యక్రమం





**అనంతపురం, క్రైమ్ ఆగస్ట్ 1, మనంన్యూస్ :** శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ( ఎస్ఆర్ఐటి ), అనంతపురంలో రోటరాక్ట్ క్లబ్ 2025-26 సంవత్సరానికిగాను నూతన కార్యవర్గ స్థాపన కార్యక్రమం విద్యార్థులు, అధ్యాపకులు మరియు రోటరీ సంఘాల ప్రతినిధుల సమక్షంలో ఎంతో ఉత్సాహభరితంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రోటేరియన్ కేశవ రెడ్డి , డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎలెక్ట్ ( ఆర్ఐడి 3160), మరియు అడ్వాన్స్ సైకాలజికల్ సర్వీసెస్ అసోసియేషన్ - అనంతపురం జిల్లా అధ్యక్షురాలు భార్గవి రెడ్డి , విచ్చేసి కార్యక్రమానికి శోభ వహిం చారు. వారి సందేశాలు విద్యార్థులను స్ఫూర్తివం తంగా, సమాజ సేవ పట్ల నిబద్ధతగా మారేలా ప్రేరేపించాయి."రోటరాక్ట్ వేదిక విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యత మరియు సమాజ పట్ల సేవా దృక్పథాన్ని పెంపొందించేందుకు ఒక గొప్పఅవకాశం,"అని కేశవరెడ్డి అన్నారు."మానసిక ఆరోగ్యం ఎంత ముఖ్యమో, సేవా కార్యక్రమాల ద్వారా దాన్ని మెరుగుపరచు కోవచ్చు", అని భార్గవి రెడ్డి పలు చిట్కాలు తెలియజేస్తూ వివరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ అనంతపురం సెంట్రల్ నుండి అధ్యక్షుడు గల్లా హర్ష, కార్యదర్శి, మెడ అరవింద్ కుమార్, మరియు రోటరీ యూత్ లీడర్షిప్ అండ్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ శాంత రాజ్ పాల్గొన్నారు. రోటరాక్ట్ డిస్ట్రిక్ట్ రిప్రజెంటేటివ్ ఆర్‌టిఆర్. తేజ అతోతా నూతన కార్యవర్గానికి ప్రమాణస్వీకారం నిర్వహించారు.కార్యవర్గ ప్రమాణ స్వీకారం:ఈ సందర్భంగా ఆర్‌టిఆర్. హర్ష (సివిల్) నూతన అధ్యక్షుడిగా, ఆర్‌టిఆర్. ఎన్. గంగాధర్ (ఈఈఈ ) కార్యదర్శిగా, మరియు ఇతర సభ్యులతో కూడిన కార్యవర్గం ప్రమాణ స్వీకారంచేయబడింది. కార్యక్రమ సమన్వయ దారులు: రోటరాక్ట్ క్లబ్ కోఆర్డినేటర్లు: వెంకట సునీల్, కిరణ్మయి, ఎన్ఎస్ఎస్ పిఓ : డా. లక్ష్మీ నారాయణఈకార్యక్రమంలోవిద్యార్థులు, అధ్యా పకులు, అతిథులు రోటరీ క్లబ్ ప్రతినిధులు సుమారు 1000 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మన ముఖ్యమంత్రి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



**నంబులపూలకుంట ఆగస్టు 1 మనంన్యూస్ :** పేదరికం లేని రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉండాలని ప్రపంచ దేశాలు కూడా మన రాష్ట్రము అభివృద్ధి దశలో చూడాలని టెక్నాలజీ అభివృద్ధి ఉండాలని మన ముఖ్య మంత్రి ఆలోచన ధోరణి మహా అద్భుతం అన్నారు. తెలుగుదేశం యువ నాయకుడు వంకమద్ది రవీంద్ర సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మన రాష్ట్రానికి పారిశ్రామికవేత్తలు పెట్టుబడి పెట్టడానికి భయపడేవారు కానీ మన రాష్ట్రం కూటమి ప్రభుత్వం ఏర్పడిన నుండి ఇప్పుడు వరకు అనేక దేశాల నుంచి పారిశ్రామికవేత్తలు పెట్టుబడులుపెట్టడానికి ఆసక్తి చూపుతున్నారు . మన రాష్ట్రములో పేదరికం నివారించడానికి ఉపాధి కల్పించడానికి అనేక పరిశ్రమలు మన రాష్ట్రం రావడానికి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి ఎంతో ఉన్నదని తెలపడం జరిగింది.

## పెన్షన్స్ పంపిణీ చేసిన చైర్మన్ నరసింహరాజు



**మడకశిర,ఆగస్టు 01,మనంన్యూస్:** మడకశిర నగరపంచాయతీ పరిధిలో కొత్తగా మంజూరైన జీవిత భాగస్వామి పెన్షన్స్ (స్పౌస్ పెన్షన్)లబ్ధిదారులకు నగర పంచాయతీ చైర్మన్ నరసింహ రాజు శుక్రవారం పంపిణీ చేసారు.ఈ సందర్భంగా కమిషనర్ పి.జగన్నాథ్ మాట్లాడుతూ నగర పంచాయతీ పరిధిలోని 6 సచివాలయాలు నందు 34 జీవిత భాగస్వామి కొత్త పెన్షన్లు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందన్నారు.దీనిలో భాగంగానేమడకశిర పట్టణం నందు స్థానిక మలేరోప్పం ప్రాంత సచివాలయం పరిధిలో జీవిత భాగస్వామి పెన్షన్ పథకం ను మున్సిపల్ చైర్పర్సన్ చేతుల మీదుగా లబ్ధిదారులకు నగదు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పెన్షన్ తీసుకుంటూ మరణించిన పురుషుల భార్యలకు జీవిత భాగస్వామి పెన్షన్ (స్పౌస్ పెన్షన్) వర్తిస్తున్నందున అలాంటి వారికి రూ 4 వేలు నగదు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కన్వీనర్లు నాగరాజు, నాగజు మడకశిర పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ రవి, నాయకులు అక్కంపల్లి వద్దే బాబు, ఈశ్వర్, కరియన్న,సోమశేఖర్, చిన్నప్ప, చిక్కన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకం నగదు పంపిణి



**గుడిబండ,ఆగస్టు 01,మనంన్యూస్:** ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకం ద్వారా కొత్తగా మంజూరైన లబ్ధిదారులకు శుక్రవారం నగదు పంపిణి చేసినట్లు గుడిబండ మండలం కరికెర గ్రామ పంచాయతీ టిడిపి నాయకుడు రవిస్వామి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 1న తెల్లవారక ముందే గ్రామాల్లో పెన్షన్ లబ్ధిదారుల నివాసంనకు వెళ్లి తలుపులు తట్టి పెన్షన్ నగదు పంపిణి చేస్తున్నట్లు విషయం తెల్పిందేనన్నారు.ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసినవాటిని కరికెర గ్రామంలో పెన్షన్ లబ్ధిదారులకు నగదు పంపిణి చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,మహిళా పోలీస్ విజయ లక్ష్మీ,స్థానిక టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెల్లవారగానే లబ్ధిదారుల తలుపులు తట్టి ఎన్టీఆర్ పెన్షన్ నగదు పంపిణి

### - మండల కన్వీనర్ క్రిష్ణమూర్తి

**అమరాపురం,ఆగస్టు 01,మనంన్యూస్:** ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెల్లవారగానే లబ్ధిదారుల ఇంటి తలుపులుతట్టి ఎన్టీఆర్ పెన్షన్ భరోసా నగదు పంపిణి చేసినట్లు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఇ.క్రిష్ణమూర్తి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆర్థిక సమస్యలు ఉన్నకూడా సిఎం చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ పెన్షన్ లబ్ధిదారుల కళ్ళల్లో సంతోషం చూడాలన్నదే ధ్యేయంగా ప్రతి నెల 1న ఉదయమే లబ్ధిదారులకు పెన్షన్ నగదు చేస్తున్న విషయం తెల్పిందేనన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,మాజీ ఎంపీటీసీ లింగరాజు,డీలర్ స్టూడియో హనుమంతరాయ తదితరులు నాయకులు పాల్గొన్నారు.



## స్పందన హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**చెన్నేకొత్తపల్లి ఆగస్టు 1 మనంన్యూస్ :** మండల కేంద్రము చెన్నేకొత్తపల్లి సిఎస్ఆర్ఫంక్షన్హాల్లో ఆగస్టు మూడవ తేదీన ఆదివారం ధర్మవరం స్పందన హాస్పిటల్ వైద్య బృందంఆధ్వర్యంలోఊపిరితిత్తులు, చాతి ,అలర్జీ ,అస్తమ వైద్య నిపుణులు పూర్ణచంద్ర ,పురిటి పిల్లల చిన్న పిల్లల వైద్య నిపుణులు అహమ్మద్ గౌడ్ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరము నిర్వహించబడును. కావున చెన్నేకొత్త పల్లిమండలప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని తెలిపారు.

## కానిస్టేబుల్ ఫలితాల్లో జిల్లా టాపర్గా రాఘవేంద్రారెడ్డి



**చిలమత్తూరు, ఆగస్ట్ 1, మనంన్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం విడుదలైన కానిస్టేబుల్ ఫలితాల్లో చిలమత్తూరు మండలానికిచెందిన అభ్యర్థి దుమ్మురేపాడు. ఏకంగా జిల్లా నెంబర్ వన్ స్థానాన్ని సాధించిశభాష్అనిపించుకున్నాడు. మండల పరిధిలోనిచిలమత్తూరు పంచాయితీ లాలే పల్లికి చెందిన జయచంద్రారెడ్డి కుమారుడు రాఘు వేంద్రారెడ్డి జిల్లా టాపర్ నిలిచాడు. 159 మార్కులతోఅగ్రస్థానానికి చేరిఅందరి మన్న నలు పొందాడు. కృషి, పట్టుదలతోనే ఇంతటివిజయాన్నిసాధించినట్లు తల్లిదండ్రులు, గ్రామస్తులు తెలిపారు. రాఘ వేంద్రారెడ్డినిస్థానికులు అభినందించారు.

## హిరేగుంటునూరు శ్రీ ద్యా మలాంభదేవికి విశేష పూజలు



**అమరాపురం,ఆగస్టు 01, మనంన్యూస్:** కుంచిటివక్కలిగర సోమేనళ్ళి జానకల్లు గోత్రంనకు చెందినవారి కులదేవత అయిన కర్నాటకలోని చిత్ర దుర్గ జిల్లా హిరేగుంటునూరు శ్రీ ద్యామ లాంభ దేవికి శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా విశేష ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవాలయం పూజారప్ప మంజునాథ్ తెలిపారు. ఉదయం అమ్మవారికి వివిధ అభిషేకములు,కుంకుమర్చనలు జరిపి,ప్రత్యేక అలంకరణ చేసి,మహామంగళ హారతి తీర్థ ప్రసాద వినియోగం గావించారు. దేవాలయం అభివృద్ధి కమిటీ సేవా సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న సంతర్పణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత వాసులే కాక,కర్నాటక, ఉమ్మడి అనంతపురం జిల్లాలాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్నారు.

## సామాజిక పింఛన్లతో మహిళలకు ఆసరా



**రాప్తాడు, ఆగస్టు1,మనంన్యూస్:** సామాజిక పింఛన్లతో బాధిత మహిళలకు ఆసరా వస్తోందని కన్వీనర్ కొండప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, సొసైటీ చైర్మన్ గోపాల్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కృష్ణయ్య పిలుపు నిచ్చారు. శుక్రవారం సామాజిక పింఛన్లతో పాటు వితంతువులకు కొత్త పింఛన్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీత,ఇంచార్జ్ ధర్మవరపు మురళి ఆధ్వర్యంలో రాప్తాడునుఆదర్శవంతంగాతీర్చిదిద్దుతున్నామన్నారు.కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, సర్పంచ్ సాకే తిరుపాలు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## చంద్రబాబు మోసాలను గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరించే బాధ్యత జగనన్న సైనికులదే

– నిద్రగట్ట వలస గ్రామాల్లో బాబు షూరిటీ మోసం గ్యారంటీకి విశేష స్పందన – హాలుకురు కాంతరాజు చౌళూరు మధు మతి రెడ్డిలు





**అమరాపురం,ఆగస్టు 01,మనంన్యూస్:** సిఎం చంద్రబాబు చేస్తున్న మోసాలను గడపగడపకు వెళ్లి ప్రజలకు స్పష్టంగా వివరించాల్సిన బాధ్యత జగనన్న సైనికులపై ఎంతైనా ఉందని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు హాలుకురు కాంతరాజు,రాష్ట్ర మహిళా వింగ్ ప్రధాన కార్యదర్శి చౌళూరు మధు మతి రెడ్డి లు కోరారు.రాష్ట్ర మాజీ సిఎం,వైఎస్ ఆర్సీపీ వ్యవస్థాపక అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు ఎంతో ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాల్లో భాగంగా అమరాపురం మండలం నిద్రగట్ట,వలస పంచాయతీ గ్రామాల్లో శుక్ర వారం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు హాలుకురు కాంతారాజు, వైసీపీ రాష్ట్ర మహిళా వింగ్ ప్రధానకార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి, మడకశిర ఇంచార్జి ఈరలక్కప్ప,అమరాపురం సర్పంచ్ ఎం.వాగేష్,తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో అధికార దాహంతో కూటమి పార్టీలు ఆధ్వర్యంలో చంద్రబాబు ఎన్నో సాధ్యం కాని హామీలు కురిపించడంతో పాటు బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ,సూపర్ సిక్స్ పథకాలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం సంవత్సరం గడచినప్పటికి కూడా ఒక్క హామీని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయక పోవడమే కాకుండా,రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ వైసీపీ ప్రజాప్రతి నిధులు,ముఖ్య నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తూ జైల్లో పెట్టిస్తు,ప్రభుత్వ పాలన గాలికి వదిలేసారని వారు తీవ్ర స్థాయిలో ధ్వజ మెత్తారు.ఇదే విషయాన్ని ప్రజలకు వివరించేందుకు జగనన్న సైనికులు సిద్ధం కావాల్సిందిగా వారు కోరారు.వైసీపీ మరింత బలోపేతనికి వైసీపీ శ్రేణులు కలసి కట్టుగా,సమన్వయంతో పాటుపడాల్సిన సమయం ఆసన్నమ య్యిందన్నారు.అనంతరం బాబు షూరిటీ మోసం గ్యారంటీ క్యూ ఆర్ కోడ్ ఫ్లెక్సీని వారు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ త్రిలోక్, ఎంపీపీ ఈరన్న,నియోజక వర్గం బీసీ సెల్ అధ్యక్షుడు శివకుమార్, ఎంఎంపిటీసీలు అనసూయమ్మ మంజునాథ్, కెంచప్ప, నారాయణ గౌడ,వలస సర్పంచునాగమణిహితేం ద్ర,ఇనగలూరు సర్పంచ్ నటరాజు,వైసీపీ నాయకుడు హనుమంతనపల్లిరామకృష్ణరెడ్డి,మండల్ఎస్సీసెల్నాయకుడునిద్రగట్ట మంజునాథ్,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,అధికసంఖ్యలోప్రజలు పాల్గొన్నారు

## తాళికెర గ్రామంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీకి అనూహ్య స్పందన



– హాలుకురు కాంతరాజు చౌళూరు మధు మతి రెడ్డిలు

**గుడిబండ,ఆగస్టు 01,మనంన్యూస్:** గుడిబండ మండలం,పంచాయతీ కేంద్రమైన తాళికెర గ్రామంలో శుక్రవారం వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించిందని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు హాలుకురు కాంతరాజు,రాష్ట్ర మహిళా వింగ్ ప్రధాన కార్యదర్శి చౌళూరు మధు మతి రెడ్డి లు తెలిపారు. రాష్ట్ర మాజీ సిఎం,వైఎస్ ఆర్సీపీ వ్యవస్థాపక అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు ఎంతో ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాల్లో భాగంగా తాళికెర గ్రామంలో శుక్ర వారం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథులుగారాష్ట్రబీసీసెల్ ఉపాధ్యక్షుడు హాలుకురు కాంతారాజు, వైసీపీ రాష్ట్ర మహిళా వింగ్ ప్రధానకార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి, మడకశిర ఇంచార్జి ఈరలక్కప్ప,గుడిబండ మండల కన్వీనర్,సీసీ గిరి సర్పంచ్ డిఎల్ యంజేరగౌడ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో అధికార దాహంతో కూటమి పార్టీలు ఆధ్వర్యంలో చంద్రబాబు ఎన్నో సాధ్యం కాని హామీలు కురిపిం చడంతో పాటు బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ,సూపర్ సిక్స్ పథకాలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం సంవత్సరం గడచినప్పటికి కూడా ఒక్క హామీని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయక పోవడమే కాకుండా,రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ వైసీపీ ప్రజాప్రతి నిధులు,ముఖ్య నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తూ జైల్లో పెట్టిస్తు,ప్రభుత్వ పాలన గాలికి వదిలేసారని వారు తీవ్ర స్థాయిలో ధ్వజ మెత్తారు.ఇదే విషయాన్ని ప్రజలకు వివరించేందుకు జగనన్న సైనికులు సిద్ధం కావాల్సిందిగా వారు కోరారు.వైసీపీ మరింత బలోపేతనికి వైసీపీశ్రేణులుకలసికట్టుగా,సమన్వయంతోపాటుపడాల్సిన సమయం ఆసన్నమయ్యిందన్నారు.అనంతరం బాబు షూరిటీ మోసం గ్యారంటీ క్యూ ఆర్ కోడ్ ఫ్లెక్సీనివారుఆవిష్కరించారు.ఈకార్యక్రమంలోవైఎస్ఆర్సీపీ స్థానిక నాయకులు, ఇనగలూరు సర్పంచ్ నటరాజు,వైసీపీ నాయకుడు హను మంతనపల్లి రామ కృష్ణ రెడ్డి, మండల్ ఎస్సీ సెల్ నాయకుడు నిద్రగట్ట మంజునాథ్, తదితరులు, నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ కార్యక్రమం



**గుత్తి రూరల్ ఆగస్టు 01 (మనం న్యూస్):** గుత్తి మున్సిపాలిటీ పరిధిలో నందు ఆగస్టు 1వ తేదీన గుత్తి మునిసిపాలిటీ తరుపున సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటి పింఛన్ పంపిణీ లో భాగంగా 1వ తేదీ సాయంత్రం 5.00 గంటల సమయానికి 4471 పింఛన్లకు గాను 4292 పింఛన్లు 96% పంపిణీ చేశామని గుత్తి మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఉదయాన్నే ఇంటి వద్ద పింఛను పంపిణీ మార్గదర్శకాల ప్రకారం మొదటి రోజు పింఛను పంపిణీలో మెరుగైన ప్రోగ్రెస్ రూపంగా పింఛను పంపిణీ జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు యం.కె చౌదరి, టిడిపి నాయకులు, మునిసిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అగళి మండలానికి 122 కొత్త విడో పెన్షన్లు మంజూరు

ఎంపీడీవో రాజేంద్రప్రసాద్



**అగళి,ఆగస్టు 01 మనంన్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకటవ తేదీనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ప్రతి ఒక్కరికి అందజేయాలని ఆదేశించారని శుక్రవారం అధికారులు లబ్ధిదారులకు పూర్తిగా పంపిణీ చేయాలని జెడ్పిటిసి ఉమేష్ పేర్కొన్నారు. గురువారమే పెన్షన్ పంపిణీకి డబ్బులను బ్యాంకుల ద్వారా డ్రా చేసుకుని సిద్ధంగా ఉంచుకున్నారు. అగలి మండలం కోడిపల్లి తదితర గ్రామాలలో శుక్రవారం ఉదయమే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మండలానికి కొత్తగా 122 పెన్షన్లు మంజూరయ్యాయని తెలిపారు.మండల వ్యాప్తంగా 5330పెన్షన్ దారులకు రెండు కోట్ల 64 లక్షల 88000 రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. నాయకులు మాటాడుతూ అర్హత గల ప్రతి ఒక్కరికి పెన్షన్ అందజేయాలని సూచించారు. అర్హత ఉండి పెన్షన్ రానివారు ఉన్న యెడల వారందరికీ కూడా అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.వృద్ధులు వితంతువులు వికలాంగులు అందరికీ కూడా పెన్షన్లు ఇళ్ల వద్దకే వచ్చి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరు పెన్షన్ తీసుకోవాలని సూచించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్,జెడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి, ఎంపీపీ రేణుక కామరాజు, సింగల్ విండో డైరెక్టర్ శివప్ప,ఆయా స్థానికుల నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొని పంపిణీ చేశారు

# లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో భేటీ

– కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి



**మడకశిర,ఆగస్టు1,మనంన్యూస్:** కాంగ్రెస్ పార్టీ అధినేత,లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని ఢిల్లీలో శుక్రవారం మాజీ మంత్రి,కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.లోక్ సభలో ఎన్డీఏ కూటమి,మోదీ విధానాలను రాహుల్ గాంధీ ఎండగడుతూ ప్రధానిమోడీజీకి చమటలు పట్టిస్తూ,గడగడ లాడిస్తున్న విషయం తెల్సిందే. ఈ నేపథ్యంలోరాహుల్ గాంధీని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియ జేసేందుకు రఘువీరారెడ్డిశుక్రవారంఢిల్లీచేరుకునికాంగ్రెస్అధినాయకుడురాహుల్ గాంధీని కలసిఅభినందిస్తూకృతజ్ఞతలు తెలియజేసారు.అనంతరం వారు ప్రస్తుత తాజా రాజకీయపరిణామాలుపట్ల చర్చించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెల్సింది.

## కేఎస్ఎన్ కళాశాలలో క్విజ్ వ్యాసరచన పోటీలు



**అనంతపురం, ఆగస్టు 01, మనంన్యూస్** : ఎన్ఆర్సి లెవెల్లో ఆర్టీఐ ఆక్ట్ గురించిన క్విజ్ వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగిందని కేఎస్ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యలత తెలియజేశారు. కళాశాల స్థాయిలో వివిధ కళాశాలలో ఈ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు ఈరోజు కేఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో ఈ పోటీలను ఆరు కళాశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ పోటీలలో విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యలత సర్టిఫికెట్ మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ రంగయ్య, ఎన్ఆర్సి కోఆర్డినేటర్ రేణుకాదేవి, షఫీ, రామాంజనేయులు, రామన్ నాయుడు, పర్వీన్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేడే అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకంనకు శ్రీకారం

– రైతన్నల బ్యాంకు ఖాతాల్లోకి నగదు జమా

– మండల వ్యవసాయ శాఖ అధికారి మంజునాథ్



**అమరాపురం,ఆగస్టు 01,మనంన్యూస్:** నేడు శనివారం రైతులు ఎన్నో ఆశలతో ఎదురు చూస్తున్న అన్న దాత సుఖీభవ,పి ఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం నిధులు విడుదలకు శ్రీకారం చుట్టనున్నట్లు అమరాపురం మండల వ్యవసాయ శాఖ అధికారి మంజునాథ్ తెలిపారు.శుక్రవారం తన కార్యాలయంలోవిలేకరులతో మాట్లాడు తూ అమరాపురం మండలంలోని అన్నదాత సుఖీభవ పథకం కింద 9250 మంది రైరులకు గాను రూ 462–50 లక్షలు.పిఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా 8666 మంది రైరులకు గాను రూ 173–32లక్షలు నిధులు రైతన్నల బ్యాంకు ఖాతాల్లోకి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జమా చేయనున్నట్లు ఏ ఓ వివరించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నేడు తూర్పు వీరయ్య పాల్యం ,దర్శి, ప్రకాశం జిల్లా నందు ప్రారంభించనున్నట్లు ఏఓ మంజునాథ్ తెలిపారు.

# ప్రజల ఆరోగ్య పరిరక్షణయే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- ఆరోగ్య రంగంలో పీ4 మార్గదర్శక మోడల్
- క్షేత్ర స్థాయి సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోండి..రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశం
- పీ4 యాక్టివిటీకి రాజకీయాలకు అతీత మద్దతు అవసరం.. తెలుగుదేశం నేత పరిటాల శ్రీరామ్
- ప్రతి గడపకూ ఆరోగ్య సేవలు చేరాలి.. జనసేన నేత చిలకం మధుసూదన్ రెడ్డి




**ధర్మవరం, ఆగస్ట్ 01 మనం న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ4 సమీక్షా కార్యక్రమం శుక్రవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో జరిగింది. సమావేశంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డితో పాటు పలువురు ప్రభుత్వ అధికారులు, పీ4 మెంటర్లు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్దఎత్తున హాజర య్యారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ పీ4 అనేది కేవలం ఒక పథకం కాదన్నారు.ఇది ఆరోగ్యంపై ప్రజల భాగ స్వామ్యాన్ని పెంపొందించే ఉద్యమమని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య సూచీలు మెరుగు పడేందుకుఇది మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు.. క్షేత్రస్థాయిలో పరిస్థితులపై సమగ్ర అధ్యయనం చేయడంద్వారావాస్తవసమస్యలకుసరైన పరిష్కారాలను ప్రభుత్వం అందించగలదన్నారు. ఆరోగ్య రంగంలో సమగ్రతకు పీ4 కీలకమైనదన్నారు. ఇది వైద్య సేవల సరఫరాకు మాత్రమే పరిమితం కాకుండా ప్రజల జీవిత నాణ్యతను మెరుగుపర్చే దిశగా తీసుకెళ్తోంద న్నారు. ఇందులో రాజకీయాలకు చోటు లేదన్నారు. ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడు తూ పీ.4 కార్యక్రమం ప్రజల్లో ఆరోగ్యంపై స్పష్టమైన అవగాహన కల్పిస్తోంద న్నారు.. ప్రభుత్వం తీసుకున్న ఈ కార్యక్రమానికి రాజకీయాల అతీతంగా మద్దతు ఇవ్వాలని కోరారు. స్థానిక సమస్యలను గుర్తించడంలో పీ4 మెంటర్లు అద్భుతంగా పనిచేస్తున్నారన్నారు.. వారి సమీక్షల ఆధారంగా అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి వ్యాఖ్యానిస్తూ పీ4 అనేది ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే సామూహిక కృషి ఫలితమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ కొంతమంది ప్రాథమిక వైద్య సేవలకు దూరంగా ఉన్న పరిస్థితిని పీ4 ద్వారా అధిగమిం చవచ్చన్నారు. ప్రతి గడపకు ఆరోగ్య సేవలు చేరే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాల న్నారు. సమావేశంలో పీ4 మెంటర్లు వారి అనుభవాలు, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్లను వివరించారు. స్థానికంగా తీసుకున్న చొరవల ద్వారా ఎలా మార్పు వచ్చింది, ప్రజల స్పందన ఎలాఉందోమంత్రితో అనుభవాలు పంచుకున్నారు. ప్రభుత్వం ఈ ఫలితాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు చర్యలు తీసుకుంటుందని మంత్రి హామీఇచ్చారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి, మహేష్, మున్సిపల్ కమీషనర్ ప్రమోద్ కుమార్,ధర్మవరం,బత్తలపల్లి,ముదిగుబ్బ ఎంపీడీఓలు నరసింహ నాయుడు, ఎంపీడీఓ నబీ రసూల్, సాయిమనోహర్,శ్రీనివాసులు,వెంకట రంగారావు, ధర్మవరం,బత్తలపల్లి,తాడిమర్రి,ముదిగుబ్బ తహ శీల్దార్లుపి.ఎల్. సురేష్ బాబు,స్వర్ణలత, నారాయణ స్వామి, భాస్కర్ రెడ్డి, సి.వి.ఏ.పి. అకాడమీషియన్ సురేంద్రనాయుడు, బృంద సభ్యులు, నియోజకవర్గ మార్గదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబాలు నివాసం ఉంటున్న బైపాస్ రోడ్డులో బార్ అండ్ రెస్టారెంట్‌కు అనుమతులు తొలగించండి

– స్కూల్ పిల్లలు,మహిళలు చాలా ఇబ్బంది



**హిందూపురం ఆగస్టు 01 (మనం న్యూస్) :** హిందూపురం పట్టణం ఆటోనగర్‌కు దగ్గరగా మూసా నగర్ సమీపంలో ఇంతకుమునుపే బార్ కలిగి ఉన్నందున కొందరు మద్యం సేవించి చాలా హీనముగా ప్రవర్తిస్తూ ఉండేవారు, దానివలన ప్రతి ఒక్కరూ చాలా ఇబ్బందులను ఎదుర్కోవడమైనది. బస్టాండ్ కి వెళ్లాలన్న, స్కూల్ పిల్లలు పాఠశాలలకు వెళ్లాలన్న, మహిళలు వెళ్లాలన్న, ప్రార్థన మందిరం (మసీదు) దగ్గరగా ఉండడంతో ప్రార్థనలకు వెళ్లాలన్న, తీవ్ర ఇబ్బందులకు గురవుతుం దేవారము. ప్రస్తుతం అక్కడే నిసార్ అహ్మద్ అలియాస్ గోరంట్ల నిసార్ అను అతను బైపాస్ రోడ్డు నందు బార్ అండ్ రెస్టారెంట్ పెట్టుటకు సన్నాహాలు చేయుచున్నారు. అయితే సదరు మూసానగర్ కాపురం చేయుచున్న ప్రజలు, మహిళలు,విద్యార్థులకు మరియు మసీదులో ప్రార్థనలకువెళ్లే ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉంది. బస్సుకు వెళ్లాలన్న బస్టాండ్ పక్కనే ఉండడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతాము. బస్టాండ్ నందు మహిళలు బస్సుల కోసం ఆటోల కోసం వేచి ఉండేపరిస్థితి,ప్రతిదినం స్కూలుకు వెళ్లే విద్యార్థులు వెళ్ల వెలసిన పరిస్థితి కాబట్టి బైపాస్ రోడ్డు నందు బార్అండ్‌రెస్టారెంట్‌కుఅనుమతులు తొలగించ వలసిందిగా మనవి మనవి చేసుకుంటూ హిందూపురం పట్టణ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సిఐనీ ,రెండవ పట్టణ ఎస్సై నీ కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలోమూసా మసీదు కమిటీ ముతవల్లి



కె. ఆయుబ్ ఖాన్ మరియు కమిటీ సభ్యులు మూస నగర్ పెద్దలు హాట్ చిప్స్ రఫీక్, ఎక్స్ సాని ముతవల్లి ముజీబ్, ఎక్స్ ముతవల్లి నూరుల్లా తౌసిఫ్ బెగ్ ఆక్సిజన్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ కె ఫైరోజ్ ఖాన్ 313 షెఫ్జా, మార్కెట్ యార్డ్ బల్లు ఫయాజ్ ఖాన్ సిద్దిక్ తదితరులు కలుసుకొని బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేస్తున్నట్టు వంటి బార్అండ్‌రెస్టారెంట్‌కు వ్యతిరేకంగా నిలిపియేవాలి అనీ ఎక్సైజ్ డిపార్టుమెంటు సిఐని 2వ పట్టణ ఎస్ఐని కలిసి వినతి పత్రం సమర్పించారు.

## వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం

**కుందుర్పి, ఆగస్టు 01,మనంన్యూస్:** వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించి సాగునీటి ప్రాజెక్టులు విభజన హామీల మీద పోరాడేందుకు వివిధ పార్టీలు ప్రజాసంఘాలతో కలిసి ఒక కమిటీ వేయడం జరిగింది. ఈ కమిటీని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు రమణ జిల్లా అధ్యక్షులు ఆకుతోటపల్లి, నారాయణరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు అఖిలపక్ష సమావేశం నిర్వహించి, ప్రకటించిన కమిటీ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక తాలూకా కమిటీ ప్రకటన అధ్యక్షులు : నిజవల్లి బాబు ప్రధాన కార్యదర్శి:– వసంత్ కుమార్ ఉపాధ్యక్షులు(3) కృష్ణమూర్తి (4) నాగరాజు కార్యదర్శులు (5)




ములకనూరు గంగాధర (6) ఉద్దీప్ సింహ(7)చెలిమప్ప (8) గొర్ల కృష్ణ (9) ఆలూరి నరేష్ (10) రవిచంద్ర రెడ్డి తదితరులు ఈ కమిటీ లో ఉండి, కళ్యాణదుర్గం అభివృద్ధికి కృషి చేసేందుకు ఈ కమిటీ లో పాల్గొన్నారు.

## సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బి రవి కిరణ్ మేనేజర్‌గా పదోన్నతి

**గుత్తి రూరల్ ఆగస్టు 01 (మనంన్యూస్):** గుత్తి పట్టణంలోని మునిసిపల్ కార్యాలయం యందు సీనియర్అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బి. రవి కిరణ్‌నుకి మేనేజర్‌గా పదోన్నతి పొంది మండపేట మునిసిపాలిటీకి బదిలీ అయ్యారు. రవికిరణ్ గుత్తి మునిసిపాలిటీ యందు 2015 నుండి 2019 వరకు మరియు 2024 నుండి ప్రస్తుతం వరకు విధులు నిర్వహిస్తున్నారు. మేనేజర్‌గాపదోన్నతిపొందినరవికిరణ్ ని మున్సిపల్



కమిషనర్ జబ్బార్ మియా, మున్సిపాలిటీ అధికారులు, సహ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమానికి అంకితభావంగా సేవలు అందించిన రవికిరణ్ కు పదోన్నతి రావడం మున్సిపాలిటీకి గర్వకారణంగా భావిస్తున్నామని వారు రవి కిరణ్ సేవలను కొనియాడారు. అనంతరం కమిషనర్ పట్టు శాలువ కప్పి, పుష్పగుచ్ఛం అందించి రవి కిరణ్ సేవలను అభినందించారు.ఈ సందర్భంగా కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి ఆయనకు వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని అభినందనలు తెలిపారు.

# ఆగని మట్టి దందా... అధికారులకు పట్టదా?

### బిఎస్పి పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు





**రాయదుర్గం ఆగస్టు 1 మనం న్యూస్ :** అధికారుల అలసత్వం, నాయకుల పైరవీల కారణంగా నియోజకవర్గ పరిధిలోని డి. హీరెహాల్ మండలంలో తెలుగు తమ్ముళ్ల మట్టి దందా నిర్విరామంగా కొనసాగుతూనే ఉంది.మం డలంలోని మడేనహల్లి గ్రామ సమీపంలో ప్రభుత్వ భూమి నుండి వందల టిప్పర్లతో భారీ యంత్రాలతో రాత్రి పగలు తేడా లేకుండా యదేచ్ఛగా కోట్లాది రూపాయల విలువైన గ్రావెల్ మట్టిని కొంతమంది రాజకీయ నాయకులు అక్రమంగా కర్ణాటకకు తరలిస్తున్నారని బిఎస్పి పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా యదేచ్ఛగా మట్టిని తరలిస్తున్న అరికట్టాల్సిన అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కంచె చేను మేసినట్టుగా సాక్షాత్తు ప్రభుత్వ అధికారులే అక్రమ వ్యాపారాలు ఇస్తున్న కాసులకు కక్కుర్తి పడి ప్రభుత్వ భూములను సైతం మట్టి దందాకు కొమ్ము కాస్తూ ధనార్జనేద్యేయంగా అక్రమ సొమ్ముతో జేబులు నింపుకుంటూ కార్యాలయాలకే పరిమితమవుతున్నారు. మరి అరికట్టాల్సిన అధికారులే నిద్రమత్తులో ఉంటే రాజ్యాంగాన్ని అమలుపరిచేది ఎవరు?, ప్రభుత్వ భూములను కాపాడేది ఎవరు?, ప్రభుత్వం ఇస్తున్న జీతం సరిపోలేదా?, జీతం గీతం రెండు కాకుండా ఇంకా మూడవ ఆదాయం అదనంగా కావలసిందేనా అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ విషయంపై జిల్లా స్థాయి అధికారులకు తెలుసు తెలియదు కానీ స్థానిక అధికారుల కనుసన్నుల్లోనే ఈత తంగం మొత్తం జరుగుతోందని బహిరంగంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రతినిత్యంనీతి, నిజాయితీ ల ప్రబోధించే ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పర్యావరణం గురించి పాటలు నేర్పించే ఉప ముఖ్యమంత్రి, సుపరి పాలన మొదటి అడుగు అంటూ అంటూ త్వరలో ముఖ్యమంత్రి కావాలనే కలలు కంటున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్రవ్యాప్తంగా ఉన్నవి కాకుండా ఆయా నియోజకవర్గాల పరిధిలో మండల గ్రామస్థాయిలో కూడా ఏం జరుగుతుందో తెలు సుకోవాలని విజ్ఞప్తిచేశారు.అనుమతులతోనేఇవన్నీ జరుగుతున్నాయా వచ్చిన సంపాదనను మీ వరకు ఏమైనా పంపిస్తున్నారా అని ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రజాస్వామ్యానికి నాలుగవ స్తంభమైన ఫోర్త్ స్టేట్ మీడియా రంగంలో పనిచేస్తున్న మిత్రులు ఒకసారి నియోజకవర్గంలోని డి.హీరెహాల్మండలంమోడీరహలి గ్రామ చుట్టు పక్కల ఏమి జరుగుతుందో చూడాలని కోరారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు ఆకస్మికంగా తనిఖీలునిర్వహించిప్రభుత్వభూమీ నుండి అక్రమంగామట్టినితరలిస్తున్న మట్టి దందాపై శాఖపరమైన చర్యలు తీసుకుని ఉక్కు పాదం మోపాలని బహుజన సమాజ్ పార్టీ గా డిమాండ్ చేసారు.



# చేనేత కార్మికులకు శుభవార్త చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం

### నేటి నుంచే ఉచిత విద్యుత్ అమలుకు సీఎం చంద్రబాబు పచ్చజెండా



**అనంతపురం ఆగస్టు 01 మనంన్యూస్ ప్రతినిధి :** చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్తను అందించింది. రాష్ట్ర వ్యాప్తంగా చేనేత కార్మికులకు తమ చేనేత వృత్తికి అవసరమైన విద్యుత్ 200 యూనిట్ల వరకూ చేనేత మాగ్గాలకు అందించనున్నట్లు ప్రకటిం చింది. అదే విదంగా మరమగ్గాలకు 500 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ను అందించనున్నట్లు ప్రకటించడంతో చేనేత కార్మికులు, మరమ్మగ్గాల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కాగారాష్ట్ర వ్యాప్తంగా నేతన్నల ఉచిత విద్యుత్కు ప్రభుత్వం రూ.125 కోట్లు ఖర్చు చేయనుంది. 50 వేల చేనేత మగ్గాలు, 15 వేల మరమగ్గాలు కలిగిన కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. జాతీయ చేనేత దినోత్సవానికి వారం రోజుల మునుపే పథకం అమలుకు సీఎం పచ్చజెండా ఊపారు. ఇదిలా ఉండగా రాష్ట్ర చేనేత శాఖ మంత్రి, పెనుకొండ ఎమ్మెల్యే సవితమ్మ నేతన్నలకు ఉచిత విద్యుత్ అమలుపై సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు

# కోటపల్లిలో ఎంఆర్ పీఎస్ జెండా ఆవిష్కరించిన నాయకులు



### గ్రామాల నుంచి కదిలివచ్చిన దండోరా నాయకులు,ప్రజలు

**తనకల్లు, ఆగస్టు 01 (మనంన్యూస్):** మండల పరిధిలోని కోటపల్లి గ్రామంలో మాదిగ దండోరా జిల్లా నాయకులు, మండల నాయకులు గ్రామ నాయకులు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎంఆర్పిఎస్ నాయకులు మాట్లాడుతూ:-1994 ప్రారంభమైన ఉద్యమం అంచలంచెలుగా ఎదిగి వర్గీకరణ సాధించుకొని మందకృష్ణ నాయకత్వంలో అనేక ఉద్యోగాలలో రిజర్వేషన్లు సాధించుకొని ఎమ్మార్పీఎస్ ఈరోజు బలోపితమైన రోజు. మాదిగల ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉండి రాజ్యాంగ ఫలాలు అనుభవిం చాలని. సమాజంలో ప్రతి ఒక్క తల్లి తండ్రి తన బిడ్డలను మంచి విద్యను అందించి ఉన్నత స్థాయిలో నిలపాలని తెలిపారు.ఈనెల 17వ తారీఖున మందకృష్ణ మాదిగ శ్రీ సత్యసాయి జిల్లాకు విచ్చేస్తున్నారు కావున ప్రతి ఒక్కరూ పాల్గొని ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయవల సినదిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు పలక ఆంజనేయులు, మాదిగ నియోజకవర్గ అధ్యక్షులు విశ్వనాథ్, మండల అబ్జర్వర్ తోపు పారేశు ,బొంతలపల్లి ప్రసాద్,కోటపల్లి యువత టి చిన్న నరసింహులు,పి మహేష్, టి నర్సింహులు, టి భాస్కర,వెంకటరామప్ప, ఎం నర్సింహులు, కదిరమ్మ, ఎం రామచంద్ర, పెద్దఎత్తున కోటపల్లి ప్రజానీకం పాల్గొనడం జరిగింది.

# అప్లై చేసిన వెంటనే స్పౌజ్ పెన్షన్లు

### పింఛన్ల పంపిణీలో టీడీపీ, జనసేన నాయకులు



**చిలమత్తూరు, ఆగస్ట్ 1,మనంన్యూస్:** వితంతు పెన్షన్లు అప్లై చేసిన వెంటనే మంజూరు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదని చిలమత్తూరు మండల టీడీపీ, జనసేన నాయకులు పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా కొత్తగా మంజూరైన స్పౌజ్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో టీడీపి కన్వీనర్ ఎగువింటి శ్రీనివాసులు, జనసేన కన్వీనర్ చిన్న ప్రవీణ్ శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఒక పండుగలా నిర్వహిస్తోందని తెలుపారు. భర్త చనిపోయిన వెంటనే భార్యకు పెన్షన్ అందించేలా చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. గతంలో 6 నెలలకు ఒకసారి కొత్త పెన్షన్లు మంజూరు చేసేవారని కానీ ఇప్పుడు కొత్తగా పెన్షన్ మంజూరు విధానంలో కీలక మార్పులు తీసుకువచ్చి లబ్దిదారులకు వెంటనే పెన్షన్ అందేలా చేస్తున్నామని, అంకితభావం, నిబద్ధత ఎన్డీఏకూటమి ప్రభుత్వం స్వంతమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌరి శంకర్, లక్ష్మీనారాయణ యాదవ్, మంజు, చంద్ర, నాగేంద్ర, వేణు, ఆటోరామంజి,జగదీష్,నారాయణస్వామి,సచివాలయఉద్యోగులు పాల్గొన్నారు.

# మండలంలో పండగ వాతావరణంలో పింఛన్ పంపిణి కార్యక్రమం

### పాల్గొన్న మండల సచివాలయ ఉద్యోగులు టీడీపీ నాయకులు



**తనకల్లు,ఆగస్ట్ 01 (మనంన్యూస్):** తనకల్లు మండలంలోని అన్ని పంచాయితీ లలో టీడీపీ నాయకులు,సచివాలయ సిబ్బందితో ఘనంగా పింఛన్ పంపిణి కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది .ముక్యంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన గ్రామసభ కార్యక్రమంలో నూతనంగా మంజూరైన వితంతు పెన్షన్లను మండల అభివృద్ధి అధికారి రామా నాయక్, చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల ఒకటో తారీకున వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, తమ ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతుందని, అందువలన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతున్నట్లు ఆయన తెలిపారు. తెదేపా నాయకులు మరియు లబ్ధి పొందిన వితంతు మహిళలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఇచ్చిన మాట ప్రకారం సామాజిక పెన్షన్లను వృద్ధులకు 4000, వికలాంగులకు 6000, మంచానికే పరిమితమైన వారికి 15000 చొప్పున ఒకటవ తేదీనే తమ ఇంటి వద్దనే అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టాడని, భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా పెన్షన్లను పెంచి అందిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి దక్కుతుందని, రాష్ట్రం ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉన్నా కూడా ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లను ప్రతినెల 1వ తేదీన పండగ వాతావరణంలో వారికి అందిస్తున్న ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని ఆయనకొనియాడారు.అంతేకాకవితంతువులకుత్వరితగతినపెన్షన్లను మంజూరు చేయడం వలన వారికి లబ్ధిచేకూరుతుందని, తెలిపారు. అన్ని గ్రామాల టీడీపీ బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జిలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అనంతలో పింఛన్ల పంపిణీని పరిశీలించిన నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి



**అనంతపురం ఆగస్టు 01 మనంన్యూస్ ప్రతినిధి :** అనంతపురం నగరంలో శుక్రవారం జరిగిన పింఛన్ల పంపిణి కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ బాలాస్వామి పరిశీలించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడాఎలాంటిఇబ్బందులుతలెత్తకుండాసచివాలయ కార్యదర్శులు, నగరపాలక సంస్థ అధికారుల పర్యవేక్షణలో లబ్ధిదారులకు పింఛన్లు అందిస్తున్నట్లు చెప్పారు.. ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణి కార్యక్రమం బోయవీధిలో జరిగింది. లబ్ధిదారులకు పెన్షన్ మొత్తాన్ని అందిస్తున్న తీరును ఆయన పరిశీలించారు. అంతకు మునుపు నగరం లోని సంగమేష్ సర్కిల్, శారదానగర్, జే.ఎన్.టి.యు రోడ్డు, పాతవూరు,సోమనాథ్ నగర్, 2 వ రోడ్డు తదితర ప్రాంతాలలో పారిశుధ్య పనులను కమిషనర్ పర్యవేక్షించారు.

# వాల్మీకులను ఎస్టీ జాబితాలో పునరుద్ధరించండి

### జిల్లా వాల్మీకి నాయకుల డిమాండ్

**అనంతపురం ఆగస్టు 01 మనం న్యూస్ :** బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో పునర్దించాలని ఎన్నో సంవత్సరాలుగా ఉద్యమాలు చేస్తున్న, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మా న్యాయమైన డిమాండ్ పై నిర్లక్ష్యం వహిస్తున్నాయని , ఈ విషయంపై తమరు స్పందించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మా బోయ, వాల్మీకి జాతిని ఎస్టీ జాబితాలో పునరుద్ధరించేందుకు సహకరించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కు కర్నూలు జిల్లా బిజెపి ఎమ్మెల్యే డా,, పార్థసారధి ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా వాల్మీకి సంఘం నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు.



# సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

– అనంతపురం కలెక్టర్ ఆఫీస్ ముందు వినూత్నంగా విద్యార్థుల ప్లేట్ల సౌండ్‌తో ట్రంక్ పెట్టెలతో నిరసన – కలెక్టరేట్ వద్ద వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ధర్నా



**అనంతపురం, జులై 30 మనంన్యూస్ :** జిల్లాలోని సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ట్రంకు పెట్టెలు,ఖాళీ ప్లేట్లు, గ్లాసులతో వినూత్నంగా ధర్నా చేసారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవిన్యూ అధికారి( డీఆర్ఓ ) ఎ. మాలోలకి వైఎస్సార్ సీపీవిద్యార్థి విభాగం నేతలు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో ముఖ్య అతిధి గా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ. రవిచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ– సంక్షేమ వసతి గృహాలు సమస్యలకు నిలయాలుగా మారాయన్నారు. వీటిల్లో విద్యార్థుల సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చూపుతోందని మండిపడ్డారు. గత ఏడాది నుంచి సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్స్ ఛార్జీలను ప్రభుత్వం కనీసం ఒక్క రూపాయి కూడా పెంచలేదని దుయ్య బట్టారు. బయట ధరలు 200 శాతం పెరిగితే విద్యార్థుల డైట్ ఛార్జీలు మాత్రం ఒక్క శాతం కూడా పెంచలేదని విమర్శించారు. గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో పాఠశాల హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలు రూ.850 నుంచి రూ,1400కు, కళాశాల హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలు రూ.1200 నుంచి రూ.1600కు జగన్ పెంచారన్నారు. కాస్మోటిక్ ఛార్జీల కింద గత చంద్రబాబు ప్రభుత్వం కేవలం రూ.75 మాత్రమే చెల్లించగా జగన్ అధికారంలోకి రాగానే దాన్ని రూ.170కి పెంచారని తెలిపారు. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం రావడం, ఆ విద్యార్థులకు శాపంలా మారిందని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల హాస్టల్ విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని మంత్రులు తమ పిల్లల్ని వసతి గృహాల్లో చేర్పించాలని డిమాండ్ చేసారు. అప్పుడే ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు హాస్టళ్లలో ఎదుర్కొంటున్న అవస్థలు తెలుస్తాయన్నారు. ఏ ఒక్క సంక్షేమ వసతి గృహంలోనూ పిల్లలకు నాణ్యమైన ఆహారం సరఫరా చేయడం లేదు. మరోవైపు వసతి గృహాల్లో బాత్‌రూమ్‌లు, మరుగుదొడ్ల నిర్వహణ పూర్తిగా గాలికొదిలేయడంతో, అవి అధ్వాన్నంగా మారాయని ధ్వజ మెత్తారు. దోమ తెరలు, చాపలు, పెట్టెలు, దుప్పట్లు, గ్లాసులు ఇంకా విద్యార్థులకు పూర్తి స్థాయిలో పంపిణీ చేయలేదని తెలిపారు. పారిశుధ్యం లోపించి, విద్యార్థుల ఆరోగ్యం దెబ్బ తింటున్నా కూడా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ప్రహరీ గోడలు లేక విద్యార్థులు ముఖ్యంగా అమ్మాయిలకు రక్షణ కొరవడిందన్నారు. హాస్టళ్ళ నిర్వహణకు రూ.143 కోట్లు కేటాయించామని సాంఘిక సంక్షేమ మంత్రి డోలా వీరాంజనేయులు ప్రకటించారు. కానీ ఆ నిధుల మంజూరు, విడుదల జరిగిందా? ఆ నిధులు ఇస్తే ఎక్కడెక్కడ, ఎంతెంత ఖర్చు చేశారో చెప్పగలరా? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక జిల్లాల్లో ఎక్కడా నూతన హాస్టల్ భవనాల నిర్మాణం జరగలేదని స్పష్టం చేసారు. వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు జి. చంద్రశేఖర్ మాట్లాడుతూ – సన్నబియ్యం పేరుతో పాలిష్ పట్టిన బియ్యాన్ని, ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా సరఫరా చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుంటోందని విమర్శించారు.గత జగన్ ప్రభుత్వ హయాంలో హాస్టళ్లకు రోజువారీ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని కచ్చితంగా అందించేవారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా, ఏ మెనూను అమలు చేయడం లేదన్నారు. ఉడికీ ఉడకని అన్నం, నీళ్ల చారు, రుచి లేని కూరలతో విద్యార్థులకు భోజనం పెడుతున్నారు. అది తినలేక చాలా మంది విద్యార్థులు కడుపు మాడ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. సంక్షేమ హాస్టళ్లలో పిల్లలకు 27 రకాల వస్తువులు ఇవ్వాలి. కానీ అది ఎక్కడా అమలు కావడం లేదు. ప్రభుత్వం అందించిన స్కూల్ బ్యాగ్‌లు నెలన్నర గడవక ముందే చిరిగిపోయాయి. నోట్ పుస్తకాలు నాణ్యత లేవు. ప్రభుత్వానికి ఎంతసేపూ ప్రచారయావ తప్ప, వాస్తవ పనులపై ఎక్కడా శ్రద్ధ కనిపించడం లేదు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ బాల, బాలికల వసతి గృహాలు, డా. బీఆర్ అంబేడ్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, కేజీబీవీ గురుకులాల విద్యార్థుల సమస్యల్ని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వైయస్సార్ సీపీ విద్యార్థి విభాగం డిమాండ్‌చేస్తోంది. అలాగే పెరిగిన ధరలకు అనుగుణంగా వెంటనే హాస్టల్ విద్యార్థుల మెస్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేసారు.వైస్సార్సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు దేవేంద్ర కార్యక్రమానికి మద్దతు తెలియజేసారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎండీ. సుల్తాన్, వంశీ యాదవ్,బీసీ సెల్ రాష్ట్ర నాయకులు గోగుల పుల్లయ్య, నవీన్ విద్యార్థి విభాగం జిల్లా నియోజకవర్గం అధ్యక్షులు కైలాష్,కాశీ మనోజ్,సాకే. పురుషోత్తం,జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్ రెడ్డి, వెంకటేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు నిశాంత్ రెడ్డి, అశోక్, జిల్లా కార్యదర్శులు హరినాధ్ రెడ్డి, మహేష్ నాయక్, నగర విద్యార్థి నాయకులు ఆంజన్ రెడ్డి,ఫయాజ్,రాహుల్ రెడ్డి, రఫీ,విజయ్, కుమార్, నరేంద్ర, లోకేష్, నాయకులు ఇమ్రాన్,అశోక్ రాయల్ నాగేంద్ర,అనిల్,మని,సాయి, కేశవ, అంజి,కేశవ, ఆదిల్ ,గౌతమ్ సాయి,అరవింద్ యాదవ్,గౌస్, జిలాన్,శివ, సాయి,నరేంద్రరెడ్డి,వంశీనాయుడుతదితరులు పాల్గొన్నారు



## అన్నదాత సుఖీభవ సంక్షేమ పథకం నిధుల విడుదల

రైతు సేవా కేంద్రాల్లో ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు



**కూడేరు ఆగస్టు 01 (మనం న్యూస్):** రైతులందరూ ఎప్పుడెప్పుడు అని ఎదురు చూసే అన్నదాత సుఖీభవ పథకం ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ అందించింది ఈ మేరకురేపు అనగా 02-08-2025 న అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కలిపి 7000 రూపాయలు (అన్నదాత సుఖీభవ - 5000/-, పీఎం కిసాన్ 2000/-)రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగు తుంది. ఇందులో భాగంగా మన మండలంలో 9454 మంది రైతులకు గాను అన్నదాత సుఖీభవ కింద 4.73 కోట్ల రూపాయలు మరియు పీ ఎం కిసాన్ కింద 1.89 కోట్ల రూపాయలు కలిపి మొత్తం 6.62 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని రైతులు ప్రత్యక్ష ప్రసారం వీక్షించడం కొరకు సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో ఏర్పాటు చేయడం జరిగింది. కావున మన మండలంలోని ప్రతి రైతు ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించి లబ్ధిపొందగలరని ఆశిస్తున్నాము అని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

## ముర్రు పాలే బిడ్డకు శ్రీరామరక్ష

**ఓడిచెరువు ఆగస్టు01, మనం న్యూస్ :** తల్లి ముర్రుపాలే బిడ్డకు శ్రీరామరక్ష అని ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ కుమారి అంగనవాడి కార్యకర్త శ్యామల అన్నారు. గురువారం మండల పరిధిలోని మామిళ్ళ కుంట్లపల్లి అంగన్వాడి సెంటర్ నందు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సెంటర్ నందు బాలింతలకు మరియు గర్భిణీలకు తల్లి పాల ప్రాముఖ్యత గురుంచి వివరించారు. బిడ్డ పుట్టిన వెంటనే వచ్చే ముర్రు పాలు ప్రతి తల్లి తమ బిడ్డకు తప్పనిసరిగా తా పించాలన్నారు. ముర్రు పాలు తాపడంవల్లబిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. అనంతరం అంగన్వాడి సెంటర్ ద్వారా అందించి పోషక పదార్థాల గురించి వివరించారు కార్యక్రమంలోగ్రామస్తులు అంగన్వాడి తల్లులు గర్భిణీలు పిల్లలు పాల్గొన్నారు.



## నిత్యవసర సరకుల పంపిణీ సక్రమంగా చేపట్టాలి

ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం, కలెక్టరేట్ ఆగస్టు 01 మనంన్యూస్ :** రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరకుల పంపిణీ సక్రమంగా చేపట్టాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని నవోదయ కాలనీలో ఉన్న ప్రభుత్వ చౌకధాన్యపు దుకాణంలో నిత్యవసర సరకుల పంపిణీని ఇంచార్జి జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరకుల పంపిణీ పకడ్బందీగా చేపట్టాలని, కార్డు దారులకు నాణ్యమైన బియ్యం అందించాలన్నారు. రేషన్ షాపుల ముందు పట్టికలో ధరల వివరాలను రాయాలని,స్టాక్ ను ప్రదర్శించాలని ఆదేశించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తమకు తెలియజేయాలని కార్డుదారులకు సూచించారు. బియ్యం సక్రమంగా పంపిణీ చేస్తున్నారా అంటూ ఆరా తీశారు. మీ కుటుంబంలో ఎంతమంది ఉన్నారు ఎన్ని కేజీల బియ్యంవస్తుంది,తదితరవివరాలను కార్డుదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్డు దారులు మాట్లాడుతూ తమకు రేషన్ షాపుల ద్వారాపప్పును అందజేయాలని కోరారు. ప్రభుత్వం నుంచి వచ్చిన తర్వాత పంపిణీ చేస్తామని ఇంచార్జి జిల్లాకలెక్టర్‌తెలిపారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ హరికుమార్, విఆర్ఓ రామాంజనేయులు, డీలర్, కార్డుదారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## రాతి కట్టల నిర్మాణంతో భూసారం పెంపు

మైక్రో ప్రాజెక్టుతో జలకళ – వాటర్ షెడ్ చైర్మన్ యోగేంద్ర చౌదరి



**రాప్తాడు, ఆగస్టు 1, మనంన్యూస్:** వ్యవసాయ పొలాలలో భూసారం పెంపునకు గ్రామాలలోని మైక్రో వాటర్ షెడ్ ప్రాజెక్టుతో రాతి కట్టడాలు... నీటి నిల్వ కోసం కుంట కట్టలు నిర్మించి రైతులకు సహకారం చేస్తున్నారు. పొలాలలో నిర్మాణ పనులు చేయించడంతో రైతులకు రెట్టింపు మేలు జరుగుతోంది. మండలంలోని హంపాపురంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ మైక్రో వాటర్ షెడ్ ఉరవకొండ ఆధ్వర్యంలో గ్రామంలోని వ్యవసాయ పొలాలలో 18 నీటి నిల్వ కుంటలు, 16 రాతి కట్టడాలు దాదాపు రూ. 20 లక్షల వ్యయంతో నిర్మాణ పనులు చేయించినట్లు వాటర్ షెడ్డు చైర్మన్ మెందుపల్లి యోగేంద్ర చౌదరి తెలిపారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ఇంచార్జ్ ధర్మవరపు మురళి ఆధ్వర్యంలో గ్రామంలో, వ్యవసాయ పొలాలలో రెట్టింపు అభివృద్ధి చేయిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలతో స్థానికులకు చేయూత నిస్తామన్నారు.

## శ్రీ చౌడేశ్వరి అమ్మవారి అతిథి గృహాలకు ఆర్థిక సహాయం



**ఆమడగూరు ఆగస్టు 1 మనంన్యూస్ :** మండల కేంద్రంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి అతిథి గృహాలకు మండల పరిధిలోని రెడ్డివారిపల్లి గ్రామానికి చెందిన పి. య ర్రంరెడ్డి , చిన్నమ్మల జ్ఞాపకార్థం వారి పెద్ద కుమారుడు కోలార్ లోని దేవరాజ అరస్ మెడికల్ కాలేజ్ రిటైర్డ్ ప్రొఫెసర్ పి. లక్ష్మీనారాయణ రెడ్డి కుటుంబ సభ్యులు శ్రీ చౌడేశ్వరి అమ్మవారి అతిథుల గృహాలకు ఒక అదనపు గది నిర్మాణానికి అయ్యే ఖర్చుపేడు లక్షల రూపాయలు విరాళంకు గానూ శనివారం ఆలయా ధర్మ కర్త పొట్టా పురుషోత్తం రెడ్డి ఆలయ సభ్యులకు గదుల నిర్మాణానికి తక్షణ సహాయంగా రెండు లక్షల రూపాయలు రిటైర్డ్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ శ్రీ చౌడేశ్వరి అమ్మవారి అతిథి గృహా నికి లక్ష్మీనారాయణ రెడ్డి విరాళం అంద చేయడం గొప్ప విషయం అన్నారు. లక్ష్మీనారాయణ రెడ్డి కుటుంబ సభ్యులకు చౌడేశ్వరి అమ్మవారి ఆలయ కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి నెల ఒకటవ తేదీన అవ్వ తాతలకు పండుగ

### రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మాసులు చంద్రమోహన్



**సింగనమల ఆగస్టు 01 మనంన్యూస్** : ప్రతి నెల ఒకటవ తారీఖున రాష్ట్రంలోని అవ్వ తాతలకు, వితంతులకు, వికలాంగులకు పండగ రోజు అని రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మాసులు చంద్రమోహన్ అన్నారు. సింగనమల మండల కేంద్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీఆధ్వర్యంలోసింగనమలలో వృద్ధులకు వికలాంగులకు ఇతరులకు పెన్షన్లను లబ్దిదారుల ఇళ్ల వద్దకే చేరవేసే కార్యక్రమం శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే సూచనతో, సచివాలయ సిబ్బంది సహకారంతో సాగింది. లబ్దిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి వారి చేతులకు పెన్షన్లు అందజేయడం ద్వారా ప్రత్యేక సేవాతత్వాన్ని చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎక్స్ వైస్ ఎంపీపీ సి వెంకటేష్ , జడేజా,మాసుల ప్రకాష్, సచివాలయ సిబ్బంది అసిస్టెంట్ ఇంజనీర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. పెన్షన్లు అందుకున్న లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం, ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి,ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీకి, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకి కృతజ్ఞతలు,తెలిపారు. ప్రజలకు ఇంటివద్దే సేవలు అందించడం సరికొత్త ఉదాహరణగా నిలిచింది అని తెలుగుదేశం నేతలు అభిప్రాయపడ్డారు.

## కానిస్టేబుల్ పలితాల్లో ఆటో డ్రైవర్ కుమారుడి అద్భుత ప్రతిభ



**గోరంట్ల ఆగస్టు 01 మనం న్యూస్** : గోరంట్ల పట్టణంలో రెడ్డి వారి వీధికి చెందిన రవీంద్ర ,అనిత దంపతుల కుమారుడు కురుమాల చంద్రశేఖర్ ఇటీవల విడుదల అయిన కానిస్టేబుల్ పరీక్షలో 139 మార్కులతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో 66వ ర్యాంకు సాధించాడు. ఎలాంటి కోచింగ్ లేకుండా సొంతంగా నోట్స్ తయారుచేసుకొని స్నేహితులతో గ్రూప్ డిస్కషన్ చేయడం ద్వారా అను మానాలు నివృత్తి చేసుకుంటూ.. అవకాశాన్ని అందిపుచ్చు కున్నాడు డీఎస్సీ, 2019 , 2018 కానిస్టేబుల్ పలితాల్లో తృటిలో ఉద్యోగం చేజారినా...అధైర్యపడకుండా ముందుకు సాగి ఆత్మస్థైర్యం కొరవడకుండా ఈ పోటీ ప్రపంచంలో కష్టపడి చదువుకొని ఈరోజు తన కలను సాకారం చేసుకున్నాడు. ఈ సందర్భంగా పట్టణవాసులు మరియు బంధుమిత్రులు చంద్రశేఖర్ ను అభినందించారు.

## తల్లిపాలు శిశువుకు అమృత తుల్యం

**గోరంట్ల ఆగస్టు 1 మనంన్యూస్** : గోరంట్ల మండలం లోని కొత్తబయన్న పల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆగస్టు నెలలో 1 వ తేదీ నుండి 7 వ తేదీ వరకు ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని గర్భవతులు బాలిం తలు,వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు.. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు తాపించాలని ,బిడ్డకు 6 నెలలు నిండేవరకు తల్లిపాలు మాత్రమే తాగించాలని,దీనివలన బిడ్డతో పాటు తల్లి కూడా ఆరోగ్యంగా వుంటుందని , తల్లి పాలు బిడ్డకు బ్యాలెన్స్డ్ డైట్ అని ,బిడ్డకు కావలసిన అన్ని పోషకాలు తల్లిపాలలో ఉంటాయని పోతపాలు త్రాగించడం బిడ్డకు ప్రమాదకరమని అవగాహన కల్పించారు. అంతే కాకుండా తల్లి బిడ్డకు పాలివ్వడంవలన తల్లికిబ్రెస్ట్‌క్యాన్సర్,సర్వైకల్‌క్యాన్సర్ వచ్చే అవకాశాలు తక్కువ అని తెలియజేశారు. గ్రామంలోని జన్మించి 7 రోజులు అయిన బిడ్డ ఇంటి వద్ద ఆ తల్లితో మొక్క నాటించారు. అలాగే గర్భవతులు ,బాలింతల గృహ సందర్శనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు శాంతమ్మ ,ప్రభావతి , ఆశా కార్యకర్త గ్రామంలోని బాలింతలు గర్భవతులు పాల్గొన్నారు.



# ప్రతినెలా 1న ఇచ్చే పింఛన్ల పంపిణీతో ప్రతి పేద మొహంల్లో చిరునవ్వు కనిపిస్తోంది

- పేద కుటుంబానికి చంద్ర బాబే ఇంటి పెద్దకొడుకుగా అండ - దేశంలో అత్యధిక పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే

- పుట్టపర్తి మున్సిపాలిటీలో 68 మంది వితంతు మహిళలకు రూ. 2, 72,000 నగదు లబ్ధిదారులకు పంపిణీ - మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

**పుట్టపర్తి ఆగస్టు 01 మనం న్యూస్** : ప్రతి పేద మోహంలో చిరునవ్వులు చిందించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీలో శుక్రవారం వితంతువులకు మంజూరైన 68 నూతన పింఛన్లను 2,72,000 లబ్ధిదారులకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా నగదను అందజేశారు. గత కొన్ని ఏళ్లుగా భర్తను కోల్పోయి ఒంటరిగా ఉంటున్న వితంతు మహిళలను ఆదుకోవాలని సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఆగస్టు ఒకటి నుంచి అందించి వారిలో ఆత్మస్థైర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రతి పేదవాడి కుటుం బానికి చంద్రబాబు పెద్ద కొడుకుగా అండగా ఉంటారని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని 77 సచివాలయ పరిధిలో నూతనంగా 678 పెన్షన్లు మంజూరయ్యాయని వీటికి రూ.2,71, 4000 లు లబ్ధిదారులకు గ్రామసచివాలయఉద్యోగులుస్థానిక ప్రజాప్రతి నిధులు స్థానిక కూటమి పార్టీల కార్యకర్తలు ద్వారా వీటిని అందజేసినట్లు తెలిపారు. అంతే కాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతినెల 41 77 1



మంది పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్ర బాబు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు మంజూరు చేసి సుమారురూ. 18,78,00500ల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు పింఛన్ నగదును అందజేస్తున్నట్లు మాజీ మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి నెల ఒకటో తారీఖున 65 లక్షల కుటుంబాలకు 5000 కోట్లకు పైగా పింఛన్ల ద్వారా పేద కుటుంబాలకు నగదును దేశంలో ఇంత భారీ స్థాయిలో నగదు సూర్యాస్తమయం లోపు పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో 8700 కోట్లు తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి వారి తల్లి ఖాతాలో రూ. 15000 రూపాయలు జమ చేస్తోందని తెలిపారు. రైతులను ఆదుకునేందుకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా పంట పెట్టుబడి సాయం కింద ఎన్నికల ముందు టిడిపి ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం రూ. 20,000 లు అందించే కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో తొలివిడుతగా శనివారం రూ. 7000 రూపాయలు రైతులకు ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం అమరావతి రాజధాని పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను చేపట్టి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో దూర దృష్టితో ముందుకు వెళ్తోందని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నేతృత్వంలో 378 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ ఐదేళ్లలో నియోజకవర్గంలో 193 చెరువులు రెండు రిజర్వాయర్లను కృష్ణాజిల్లాలతో నింపి పుట్టపర్తి నియోజకవర్గం సస్యశ్యామలం చేస్తామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ , సచివాలయ ఉద్యోగులు , స్థానిక ప్రజా ప్రతి నిధులు పుట్టపర్తి నియోజకవర్గ కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలను బిడ్డలతో సమానంగా సంరక్షించాలి

### ఐసీడీఎస్ పీడీ ప్రమీల

**పుట్టపర్తి, ఆగస్టు 1 మనంన్యూస్** : తమ కడుపున పుట్టిన బిడ్డలను తల్లి ఎంత జాగ్రత్తగా, కంటికి రెప్పలా చూసుకుంటుందో మొక్కలను కూడా అంతే జాగ్రత్తగా సంరక్షించుకోవాలని ఐసీడీఎస్ శ్రీ సత్యసాయి జిల్లా పీడీ ప్రమీల తెలిపారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా కొత్తచెరువు మండలం మామిళ్ళకుంట క్రాస్ లో న్యూ బా బేబీ ఇంటి వద్ద శుక్రవారం నిర్వహించిన ప్లాంటేషన్ కార్యక్రమానికి పీడీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీడీ ప్రమీల మాట్లాడుతూ వాతావరణ కాలుష్యం పెరిగిపోతోందని, దీని వల్ల అనేక రకాల ప్రాణాంతక వ్యాధులు ప్రబలిపోతున్నాయని తెలిపారు. ఈ పరిణామాలు మానవాళి పాలిట ప్రాణాంతకంగా మారాయని ఆందోళన వ్యక్తం చేసారు. సమీప భవిష్యత్ లో స్వచ్ఛమైన ఆక్సిజన్ అందకుండాపోయే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు. ఇటువంటి క్లిష్టపరిస్థితుల నుంచి బయట పడాలంటే ప్రతి ఒక్కరూ ఒక మొక్క చొప్పున నాటి సంరక్షించాలని ఆమె కోరారు. అనంతరం తల్లిపాల విశిష్టతను తెలియజేశారు. పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు తాగించాలని సూచించారు. బిడ్డకు ఆరు నెలల



వరకుతల్లిపాలేతాపించాలని, అప్పుడే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగాఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు జయంతి, కొండసాని రజిత, అంగన్వాడీ వర్కర్లు, తల్లులు పాల్గొన్నారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

**సింగనమల ఆగస్టు 01 మనంన్యూస్** : సింగనమల మండల పరిధిలో తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు అన్ని విలేజ్ హెల్త్ క్లినిక్ నందు ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు చేశారు. తరిమెల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ తరిమెల విలేజ్ హెల్త్ క్లినిక్ లో బాలింతలకు మరియు గర్భిణీలకు తల్లి పాల ప్రాముఖ్యత గురుంచి వివరించారు. బిడ్డ పుట్టిన వెంటనే వచ్చే ముర్రు పాలు ప్రతి తల్లి బిడ్డకు తప్పనిసరిగా త్రాగించవలను. మొదటి 6 నెలలు తల్లి పాలు తప్ప ఇతర పాలు ఇవ్వరాదు. ఒక వేళ వేరే ఆరోగ్య సమస్యల వలన తల్లీ పాలు లేకపోతే మన అనంతపురం లో ఉన్న ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు తల్లి పాల బ్యాంకును ఉపయోగించుకోవాలని,ఈ మదర్ మిల్క్ బ్యాంకు ద్వారా ప్రభుత్వం ఉచితంగా బిడ్డకు పాలు ఇవ్వలేని తల్లులకు సరఫరా చేస్తున్నది. ఈ అవకాశాన్ని ఉపయోగంచుకోవాలని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రేస్ లలితమ్మ పి హెచ్ ఎన్ సూపర్వైసర్, మెహతాజ్ ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతనంగా మంజూరైన స్పౌజ్ పెన్షన్లను పంపిణీ చేసిన టిడిపి నాయకులు కాయల రమణ యాదవ్

సింగనమల ఆగస్టు01 మనం న్యూస్ : సింగనమల మండలం బండమీద పల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన స్పౌజ్ పెన్షన్లను సింగనమల శాసన సభ్యురాలు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు పెన్షన్లను టిడిపి నాయకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రినారాచంద్రబాబునాయుడుప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలలో అందులో భాగంగా భర్త చనిపోతే భర్తకు వచ్చే పెన్షన్ భార్యకు వచ్చే విధంగా అవకాశం కల్పించిన నారా చంద్రబాబునాయుడు ఒకటో తారీఖున వితంతువులకు పెన్షన్లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది,టిడిపి నాయకులు కాయల రమణ యాదవ్, చెన్నయ్య ఎర్రి స్వామి జయరాం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





# క్షయ వ్యాధిపై అవగాహన



**కొత్తచెరువు ఆగస్టు 01 మనంన్యూస్ :** కొత్తచెరువుప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిదిలోనీ బీసీ కాలనీలో క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డిటిసి సూపర్వైజర్ అబిద్ భాషా ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.క్షయ వ్యాధి పట్ల ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు తో పాటు గళ్ళ పడడము, ఛాతిలో నొప్పి ఉండడము, ఉదయము సాయంత్రము జ్వరము రావడము, బరువు తగ్గడము, ఆకలి మందగించడము మొదలగు లక్షణములు ఉన్న వెంటనే వైద్యులను సంప్రదించాలని, క్షయ వ్యాధి ఉన్న వారికి ఉచిత వైద్య సదుపాయము, పౌష్టికారము కొరకు రూ 6000 ఇస్తారని, వ్యక్తి గత శుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించి ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని కోరారు. ఈ కార్యక్రమములో ప్రాథమిక అభివృద్ధి కేంద్రం సిబ్బంది లీలావతి ఎంపిహెచ్ఎ కిష్టప్ప ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తండ్రి లేడు తల్లి వ్యవసాయ కూలీ కానిస్టేబుల్ కొలువు సాధించిన కూతురు దండు ఉమాదేవి



**సింగనమల ఆగస్టు 01 మనంన్యూస్ :** శింగనమల మండలం పెద్దమట్ల గొంది గ్రామం రైతు కుటుంబంలో పుట్టి రైతంగానే నమ్ముకుని జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన దండు ఉమాదేవి నేడు విడుదలైన సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యారు.వివరాలలోకి వెళ్తే దండు ఉమాదేవి తండ్రి మరణంతో అన్న దండు హరీష్ కుమార్ చెల్లెలు తన కాళ్లపై తను నిలబడాలని బాగా చదివించాడు గ్రామంలో పలువురుఆడపిల్లకిపెళ్లి చేయాలి పై చదువులు ఎందుకు అని అన్నా కూడా అలాంటి మాటలు పట్టించుకోకుండా చెల్లి పైన నమ్మకంతో బాగా చదివించాడు చెల్లెలి దండు ఉమాదేవి కూడా అన్న తనపై పెట్టుకున్న నమ్మకాన్ని కొమ్ము చేయకుండా బాగా చదివింది నేడు సివిల్ కానిస్టేబుల్ ఫలితాలలో కానిస్టేబుల్ కొలువుకి ఎంపికయింది గ్రామంలో ఆడపిల్లకు చదివేందుకు అన్న వారే దండు ఉమా దేవినిచూసిఅభినందించారు. అనంతరం కుటుంబ సభ్యులు దండు ఉమాదేవి అన్న హరీష్ కుమార్ మాట్లాడుతూ ఆడపిల్లకి చదువు ఎందుకు అనే మాట వినపడకుండా చెల్లెలపై బాధ్యత చదివించారని అన్నారు ఫలితంగా ఈరోజు గ్రామస్తులుఎందరో హరీష్ ను హరీష్ చెల్లెలు ఉమా దేవిని అభినందించారు.

## అధ్యక్షుని పర్యటన విజయవంతంపై బిజెపి హర్షం

**పుట్టపర్తి ఆగస్టు 1 మనంన్యూస్ :** రాష్ట్రఅధ్యక్షులుపివిఎన్ మాధవ్ పుట్టపర్తి పర్యటన విజయవంతం పై బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన పర్యటన విజయవంతంగా ముగిసిన నేపథ్యంలో ఇందులకు కీలక పాత్ర పోషించిన బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ ను బిజెపి నాయకులు శుక్రవారం కార్యాలయంలో ఘనంగా సత్కరించారు .ఈ సందర్భంగా ఆయనకు శాలవులు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. పుట్టపర్తిలో మునుపేన్నడు లేని రీతిలో శోభాయాత్ర నిర్వహించారని ఈ శోభాయాత్రలు బిజెపి నాయకులు కార్యకర్తలు ఎంతో క్రమశిక్షణతో ర్యాలీ నిర్వహించారని, ఇందులకు బిజెపి జిల్లా అధ్యక్షుని, ముందుచూపు పార్టీని బలోపేతం చేయడానికి కృషి, పట్టుదల ఎంతో ఉందని వారు తెలిపారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు కొండమరాజు, జిల్లా అధికార ప్రతినిధి జ్యోతి ప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సునీల్ వైట్ల జిల్లా కార్యవర్గ సభ్యులు సాకే రామాంజనేయులు ,పట్టణ అధ్యక్షులు కళ్యాణ్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న కర్ణాటక ఎమ్మెల్యే క్రిష్టప్ప కుటుంబ సభ్యులు

### ఎమ్మెల్యే కిష్టప్పకు పూర్ణకుంభముతో స్వాగతం పలికిన ఆలయ ధర్మకర్త పొట్టా పురుషోత్తం రెడ్డి



**ఆమడగూరు ఆగస్టు 1మనంన్యూస్ :** మండల కేంద్రంలో వెలిసిన చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో కర్ణాటక రాష్ట్రంలోని దక్షిణ ఉత్తర హళ్లి ఎమ్మెల్యే క్రిష్టప్ప కుటుంబ సభ్యులు శ్రావణ శనివారం సందర్భంగా శ్రీ చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. తొలుత ఆలయ ధర్మకర్త పొట్టా పురుషోత్తం రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కిష్టప్ప కు పూలమాలలు వేసి దుశ్యాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే కిష్టప్ప కుటుంబ సభ్యులకు అర్చకులు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అమ్మవారిని ఎమ్మెల్యే కిష్టప్ప కుటుంబ సభ్యులు వివిధ రకాల పండ్లు, పూలతో అమ్మవారి అలంకరించారు. అమ్మవారి ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు తీర్థ ప్రసాదాలతో పాటు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దక్షిణ ఉత్తర హాల్ ఎమ్మెల్యే క్రిష్టప్ప మాట్లాడుతూ మా ఇలవేల్పు దైవమైన శ్రీ చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకోవడం నా పూర్వజన్మ కృప అన్నారు. శ్రీ చౌడేశ్వరి ఆలయ అభివృద్ధికి ఎన్ని లక్షలైనా ఖర్చు చేస్తానని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే కిష్టప్ప గతంలో శ్రీ చౌడేశ్వరి కళ్యాణమండపం, భక్తుల చేత తీరడానికి విశ్రాంతి గదులు, తదితర ఎన్నో సౌకర్యాలు ఏర్పాటు చేశారు. అయితే భక్తులు ఇబ్బందుల దృష్ట్యా శ్రీ చౌడేశ్వరి కళ్యాణ మండపాన్ని ఆధునికంగాను, కళ్యాణ మండపాన్ని మరింత వెడల్పు చేసి భక్తుల శ్రేయస్ కోసం మరింత అభివృద్ధి చేస్తానన్నారు. అలాగే శ్రీ



చౌడేశ్వరి అమ్మవారి రథోత్సవానికి నా వంతు సహాయ సహకారాలు తోపాటు రథోత్సవం పైన గొడుగు,పంచలోకాలతోచేసినకలశాన్ని రథోత్సవానికి బహుకరిస్తానన్నారు. అలాగే శ్రీ చౌడేశ్వరి అమ్మవారిఆలయభివృద్ధికి ఎప్పుడు తమ సహాయ సహకారాలు ఉంటయాన్నరు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కిష్టప్ప కుటుంబ సభ్యులు,తో పాటు మంజునాథ్ , ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ షబ్బీర్,కృష్ణారెడ్డి దొడ్డం మూర్తి, కృష్ణారెడ్డి, రామిరెడ్డి, సప్లయర్ రమేష్, డాక్టర్ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు

# స్వాతంత్ర్య సమర యోధుడు బాలగంగాధర్ తిలక్ 105వ వర్ధంతి కార్యక్రమం

**గుత్తి రూరల్ ఆగష్టు 01 మనంన్యూస్ :** గుత్తి పట్టణంలోని ఫుట్బాల్ గ్రౌండ్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షన ర్ల భవనంలో పెన్షన ర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అబూబాకర్, అదనపు కార్య దర్శి జెన్నే కుల్లాయిబాబు ఆధ్వర్యంలో బాల గంగాధర్ తిలక్ 105వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమంలో బాలగంగాధర్ తిలక్ చిత్ర పటా లకు సెక్రెటరీ రామ్ మోహన్,అదనపు కార్య దర్శి జెన్నే కుల్లాయి బాబు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు



కార్య దర్శి జెన్నే కుల్లాయిబాబు మాట్లాడుతూ వీరు జాతీయోద్యమ పితగా పేరు తెచ్చుకున్న బాలగంగాధర్ తిలక్ మహారాష్ట్రకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు,సంస్కృత పండితులు ఉపాధ్యాయులు. వీరు "స్వరాజ్యం నా జన్మ హక్కు. నేను దాన్ని పొంది తీరుతాను"అని నినదించారు.1916లో హోమ్ రూల్ లీగ్‌ను స్థాపించి మధ్య భారత దేశంలో ప్రతి గ్రామంలోనూ తిరిగి దాని లక్ష్యాలను వివరించారు.1920 లో వీరు చనిపోయిన పుడు జాతీయ ఉద్యమం చుక్కాని లేని నావ అవుతుందని చాలా మంది భయపడ్డారు అని అదనపు కార్య దర్శి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అబూబాకర్, సెక్రెటరీ రామ్ మోహన్ ,అదనపు కార్య దర్శి జెన్నే కుల్లాయిబాబు, షైక్షావళి,నారాయణరెడ్డి, చెన్నారెడ్డి, గోవిందప్ప, నారాయణ శెట్టి, దేవదాస్,మద్దులేటి, నరసింహులు మొదలగు వారు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం



**గోరంట్ల ఆగస్టు 1 మనంన్యూస్ :** గోరంట్ల మండలం గుంటిపల్లిఎంపీయుపిఎస్ పాఠశాలలో పి.మల్లికార్జున ఉపాధ్యాయుడిగా పనిచేస్తు ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ గా ప్రమోషన్ మీద జిల్లా పరిషత్ హై స్కూల్ కోడూరుకి వెళ్లడం జరిగింది.ఇదే పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ ఎంపీపీ ఎస్ ముత్తరాయుని తాండకి బదిలీ మీద వెళ్లిన కవితకి , ఇదే పాఠశాలలో ఆనంద్ ఎంటిఎస్ టీచర్‌గా పని చేస్తూ అమారాపురం మండలానికి ట్రాన్స్ఫర్ మీద వెళ్ళారు.వీరికి ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ అధ్యక్షతన ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. వీరిని ఉపాధ్యాయ మిత్ర బృందం పూల మాలలతో సత్కరించి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 గోపాల్ ,సుధాకర్ రెడ్డి, మురళి, దామోదర రెడ్డి, రామకృష్ణ, నాగేష్, గంగిరెడ్డి, విజయ్ కుమార్, బాబాఫక్రుద్దీన్ , ప్రశాంతి, రవి సి.ఆర్. ఎం.టి పాఠశాల కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు, ఉపాధ్యా యుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాప్తాడు సిపిఐ కమిటీ ఎన్నిక

**రాప్తాడు, ఆగస్టు1, మనంన్యూస్:** రాప్తాడు నియోజకవర్గం సిపిఐ పార్టీ నూతన కమిటీ ఎంపిక చేశామని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామకృష్ణ తెలిపారు.కార్యదర్శిగాఎం రమేష్ సహాయకార్యదర్శిగా రామకృష్ణ, కార్యవర్గం 19 కౌన్సిల్ 33 మందిని ఎన్నుకున్నారు.రాప్తాడుమండలకార్యదర్శిగా ఆర్ రవీంద్ర,సహాయకార్యదర్శిఎంచలపతి,రూరల్‌మండలకార్యదర్శిగానరేష్, సహా య కార్యదర్శి దుర్గాప్రసాద్,ఆత్మకూరుమండలకార్యదర్శిగాశివను నియమించారు.




# ఎస్.కె.యులో లక్షలాది రూపాయలు దుర్వినియోగం

### చర్యలు తీసుకోవాలని ఏ.ఐ.ఎస్.ఎఫ్ డిమాండ్..రిజిస్ట్రార్ రమేష్ బాబుకు వినతిపత్రం

**అనంతపురం ఆగష్టు 01 మనంన్యూస్ ప్రతినిధి :** అనంతపురంలోనిశ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో లక్షలాది రూపాయల దుర్వినియోగం జరిగిందని అఖిల భారత విద్యార్థి సమాఖ్య నేతలు ఆరోపించారు.వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం యూనివర్సిటి రిజిస్ట్రార్ రమేష్ బాబుకు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఎస్కేయూ కార్యదర్శి రమణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో పేరుగాంచిన శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో లక్షలాది రూపాయలను దుర్వినియోగం చేసిన బీటెక్,బిఫార్మసీ,బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ పై చర్యలు వెంటనే తీసుకుని విద్యార్థులు చెల్లించిన ఫీజుల రసీదులను పరిశీలించాలన్నారు. యూనివర్సిటి ఉద్యోగులు పరిశీలన చేసుకోకుండా నిద్రపోతున్నారా లేక ఏమైనా రియల్ ఎస్టేట్, వడ్డీ వ్యాపారాలు చేస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. 2011 నుండి ఈ కళాశాలలో సెల్ఫ్ చెక్కులు, ఓచర్లు కనిపించడం లేదన్నారు. అదేవిధంగా విద్యార్థులు హాజరు తక్కువగా వచ్చినప్పుడు కండోనేంట్ ఫీజు కడతారని, అందులో కూడా తేడా ఉన్నట్టు తెలుస్తోందన్నారు. మరొవైపు పరీక్ష విభాగంలో జరిగిన ఆన్లైన్ పేమెంట్ లో కూడా అవకతవకలు కనిపి



స్తున్నాయన్నారు. వీటిపై సమగ్ర విచారణ జరిపి చర్యలుతీసుకోవాలనిఅఖిల భారత విద్యార్థి సమైఖ్య నేతలుకోరారు.లేనిపక్షాన ఆందోళ కార్యక్రమాలకు శ్రీకారంచుడతామనివారుహెచ్చరించారు. కార్యక్రమంలో సాయి మహేష్, జగదీష్ పాల్గొన్నారు.

# ప్రపంచీకరణ దాటుకొని కవిత్వాలు రాయాలి

తెలుగు వెలుగు వార్షికోత్సవ సభలో ఆచార్య రాచపాలెం - అమరమ్ కవితా సంపుటి ఆవిష్కరణ..రచయితలు, కవులు, కళాకారులకు సన్మానం



**అనంతపురం ఆగస్టు 01 మనం న్యూస్ ప్రతినిధి :** నేటి వర్తమాన కవులు ప్రపంచీకరణను దాటుకొని తమ కవిత్వాలు రాయాలని ప్రముఖ కవి, రచయిత ఆచార్య రాచపాళ్యం చంద్రశేఖర్ రెడ్డి కోరారు. శుక్రవారం నగరంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ సమావేశ మందిరంలో జరిగిన తెలుగు వెలుగు సాహిత్య, సామాజిక సేవా సంస్థ ఐదవ వార్షికోత్సవంలో కార్యక్రమ నిర్వాహకులు ప్రముఖ కవి, రచయిత టి.వి.రెడ్డి రచించిన అమరం కవితా సంపుటి పుస్తకాన్ని ముఖ్య అతిథులు ఆవిష్కరించారు. కాగా అమరమ్ పుస్తక రచయిత తెలుగు వెలుగు సాహిత్య, సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు టి.వి. రెడ్డి జన్మదిన వేడుకలు వినూత్నంగా ఫ్రూట్ కటింగ్ తో జరిగాయి. హాజరైన కవులు, రచయితలు కళాకారులు తదితర ప్రముఖులు టి.వి.రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా రాచపాళ్యం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రపంచకరణ నుండే అన్ని వాదాలు ఏర్పడ్డాయన్నారు. కవులు చాలా జాగ్రత్తగా వర్తమాన వాదాలను పట్టుకొని కవిత్వం రాయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.జనప్రియ కవి ఏలూరు యంగన్న,కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమాదేవి, ప్రముఖ హాస్య రచయిత అమరనాథ రెడ్డి, ప్రజా గాయకులు ఆది నారాయణ, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మంచాల రామకృష్ణారెడ్డి,జానపద సాంస్కృతిక శాఖ మాజీ చైర్మన్ పొట్లూరు హరికృష్ణ లు పాల్గొన్నారు. టీవీ. రెడ్డి రచించిన"అమరమ్ "కవితా సంపుటిని ఆర్టీసీ సీనియర్ కార్మిక నాయకులు జి. సంజీవులు ఆవిష్కరించారు. మొదటి ప్రతిని సీనియర్ కార్మికుడు యం. సుబ్బరంగయ్య అందుకున్నారు. గద్వాల సోమన్న "కాంతి కిరణాలు"పుస్తకాన్నిఅమరనాథరెడ్డి ఆవిష్కరించారు. పలకలూరి శివరావు రచించిన"ఎడారి ఓడ"పుస్తకాన్ని ఏలూరు యంగన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ టీ వీ.రెడ్డిసామాన్యకార్మికుడిగా ప్రస్థానం ప్రారంభించి సామాజిక సేవా కార్యకర్తగా ఎదిగారన్నారు. సాహిత్య రంగంలోకి ప్రవేశించి, కవిత్వంలో కూడా నిబద్ధతను చాటుతూ "అమరమ్" కవిత సంపుటిని తీసుకురావడం అభినందనీయమన్నారు.ఐదవ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా పలువురు కవులు, రచయితలు,కళాకారులు, పాత్రికేయులు, సమాజ సేవకులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కేంద్ర సాహిత్య పురస్కార గ్రహీతలు బండి నారాయణస్వామి, డాక్టర్ శాంతి నారాయణ, డాక్టర్ తూముచెర్ల రాజారాం, ఉప్పరపాటి వెంకటేశ్వర్లు, కొత్తపల్లి సురేష్, జెట్టి జయరాం, మధుర శ్రీ, రియాజుద్దీన్, నాగముని, తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ కార్యదర్శులు కె. అల్తాఫ్, బెల్లంకొండ రాధిక, సుబ్బరాయుడు, కోశాధికారి ఓ.ఆర్. లక్ష్మీ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## గుమ్మేపల్లిలో పింఛన్ పంపిణీ కార్యక్రమం



**సింగనమల ఆగస్టు 01 మనంన్యూస్ :** గుమ్మేపల్లిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించినఅనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి దేగల క్రిష్ణమూర్తి సర్పంచ్ దేగల లలితమ్మ అనంతపురం జిల్లా, సింగనమల నియోజకవర్గ శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ సూచనల మేరకు, పింఛన్ల పంపిణి సిం గనమల మండలం గుమ్మేపల్లి గ్రామపంచాయతీలో అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి సర్పంచ్ దేగల లలితమ్మ ఆధ్వర్యంలో పింఛన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు విద్యా మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మరియు ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ గత ప్రభుత్వంలో మంజూరు కానీ వితంతు పెన్షన్లు మంచి మనసుతో ఒకటవ తారీకే ఉదయం 7 గంటలకే పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమని వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేస్తున్న ఫర్టిలైజర్స్ యాజమాన్యం

**కళ్యాణదుర్గం ఆగస్టు 01 మనంన్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణంలో నకిలీ విత్తనాలుఇచ్చిపెట్టుబడికిమేముఇస్తామని చెప్పి రైతులతో విత్తనాలు మందులు వ్యాపారం చేయించుకుని 20 మంది రైతులతో ఒక్కొక్క రైతు 70000 వేల రూపాయలు దాకా పెట్టుబడి పెడితే పూర్తిస్థాయిలో పంట ఫెయిల్యూర్ అయింది నష్టపోయిన రైతులు ఫర్టిలైజర్ యాజమాన్యం దగ్గరికి నష్టపోయిన వారికి పెట్టుబడి ఇస్తామన్నారు కదా చాలా నష్టపోయాం మా డబ్బులు మాకు ఇవ్వండి అని అడిగితే రేపు సాయంత్రం అని కాలయాపన చేస్తున్నారు యాజమాన్య నిలదీసేటల్లుగా ఒక్క రూపాయి కూడా ఇవ్వము నీ ఇష్టమొచ్చి చేసుకోపోలోనే రైతులను బెదిరిస్తున్నారు కళ్యాణదుర్గం పట్టణంలో నాసిరిక విత్తనాలు నాశరిక మందులు అత్యధిక రేట్లకు అమ్ముతూ పేద రైతులను మోసంచేస్తూలక్షలాది రూపాయలు సంపాదిస్తున్న ఫర్టిలైజర్స్ యాజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆర్డీవో వసంత్ కుమార్ కి విన్నవించడం జరిగింది వెంటనే స్పందించి సంబంధిత అధికారులను పంపించి రైతులకు న్యాయం చేశారు ఆర్డీవోకి రైతులు ధన్యవాదాలు తెలియజేశారు ఈ ధర్నా కార్యక్రమంలో అనంతపురం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సాకే గురుమూర్తి మాదిగతాలూకావర్కింగ్ప్రెసిడెంట్అండేపల్లి హరి బాధిత రైతులు పాల్గొన్నారు





## ఘనంగా తల్లిపాలు వారోత్సవాలు



**హిందూపురం ఆగస్టు 01 (మనం న్యూస్) :** తల్లిపాలు వారోత్సవాలు ఆగస్టు ఒకటి నుంచి ఏడో తేదీ వరకు తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా సిడిపిఓ వరలక్ష్మీ ఆదేశాల మేరకు సూపర్వైజర్ అనిత ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పట్టణంలోపళనినగర్-1అంగన్వాడిసెంటర్ పరిధిలో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భవతులకు, బాలింతలకు గ్రామ ప్రజలకు తల్లిపాలు విశిష్టత గురించి తెలిపినారు.బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టాలి, ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుంది. తల్లిపాలు త్రాగడం వలన పిల్లలు ఆరోగ్యంగా చురుగ్గా ఉంటారు. తల్లిపాలు పిల్లలకు రెండు సంవత్సరాల వరకు కొనసాగించాలి. తల్లిపాలు ముద్దు డబ్బా పాలు వద్దు అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. అదే విధంగా.మునిసిపాలిటీ పరిధిలోని 31 వ వార్డులోకార్యకర్తలక్ష్మిఆధ్వర్యంలోతల్లిపాలువారోత్సవాలుఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు వి.శైలజ ,పి.చంద్రకళ, గజలక్ష్మి, సునీత, మస్తాన్ బి, తేజేశ్వని మరియు కార్యకర్తలు లక్ష్మి, షాహెదా, సుజాత, రవీంద్ర నాథ్ విజయ్ కుమార్ , జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం వెళ్లి పెన్షన్ పంపిణీ

కృతజ్ఞతలు తెలిపిన పెన్షనర్



**చెన్నేకొత్తపల్లి ఆగస్టు 1 మనంన్యూస్:** ఎంతో ప్రతిష్ఠాత్మకంగా కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పేరుతో పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం విధితమే. అయితే ఆగస్టు 1వ తేదీ శుక్రవారం అనంతపురం ఆనంద్ ఆసుపత్రి నందు బంధువులు చికిత్స చేయించుకోవడానికి వెళ్లారు. బంధువులకు సహాయం చేసే దృఢ సంకల్పంతో ఆవుకు లక్ష్మీ నరసమ్మ ఆనంద్ ఆసుపత్రికి సేవలు చేయడానికి వెళ్లారు. విషయం తెలుసుకున్న చెన్నేకొత్తపల్లి మండల బీసీ వెల్ఫేర్ అధికారి మారుతి అనంతపురం ఆనంద్ ఆసుపత్రికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. పెన్షన్ పంపిణీ చేసిన ఆయనకు పెన్షనర్ ,గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన సర్పంచ్ షబ్బీర్



**అమడగురు, ఆగస్టు 1 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన నిడుమామిడమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ షబ్బీర్ మృతదేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం దహన సంస్కారాల కోసం మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

## వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సాకే ఓబులేసు

**పామిడి ఆగస్టు 01 మనం న్యూస్ :** స్థానిక మండల పరిధిలోని వైఎస్ఆర్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ,అలాగే ఎం ఆర్ పి ఎస్,సాకే ఓబులేసు అనంతపూర్ కు వెళ్లి వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డికి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సాకే ఓబులేసు, ఆయన మాట్లాడుతూ అనంత వెంకటరామిరెడ్డి ఆగస్టు 1, 1956వ సంవత్సరంలో ఎ.వెంకట సుబ్బమ్మ, అనంత వెంకటరెడ్డి దంపతులకు అనంతపురం జిల్లా నందు జన్మించి.శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంలోను, కృష్ణ దేవ రాయ విశ్వ విద్యాలయంలోను ఎం.ఎ., బి.ఎల్. చదివి. వ్యవసాయ కుటుంబంలో జన్మించి కొంత కాలం న్యాయవాదిగా పనిచేసి 1987– 96 మధ్య కాలంలో అనంతపురం జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీగా వుండి 1996వ సంవత్సరంలో 11వ లోకసభకు పోటీ చేసి ఎన్నికై, 1998 వ సంవత్సరంలో తిరిగి లోక్ సభకు ఎన్నికై 2004లో జరిగిన లోక్ సభకు జరిగిన ఎన్నికలలో తిరిగి పోటీ చేసి 3వ సారికూడ ఎన్నికై 2009 ఎన్నికలలో పోటీ చేసి తిరిగి నాల్గవ సారి కూడా గెలిచి 15వ లోకసభకు ప్రాతినిధ్యం వహించారని ఆయన కొనియాడారు, ఇలాగే ఎన్నో పదవులు అధిరోహించాలని ఆయన అన్నారు.

